అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి 93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 93962 18955

సంపుటి : 17 సంచిక : 276 | 17-11-2025 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## హిందూ సనాతన ధర్మ రక్షణే నా లక్ష్యం : బండి సంజయ్

హైదరాబాద్:

జూబ్లీహిల్స్ ఫలితాల తర్వాత హిందువుల్లో కసి పెరిగిందని బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. హిందువులు ఓటు బ్యాంకుగా మారాల్సిందేనని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇతర మతాల్లో చేరిన హిందువులకు ఘర్ వాపసీ అంటూ బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిజెపి ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. మన కోసం హిందూ ధర్మ రక్షణ ద్వారాలు తెరిచే ఉన్నాయని, మతం మార్చుకుంటే దేవుళ్లను మోసం చేసినట్లేనని బండి తెలియజేశారు. అన్ని కులాలు తమ సామాజికవర్గ సంక్షేమానికి పాటుపడుతూనే.. హిందూ ధర్మం కోసం పనిచేయాలని, హిందూ సనాతన ధర్మ రక్షణే తన లక్ష్యం అని.. పేర్కొన్నారు.

## ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకూ

# సమ ప్రాధాన్యం

### సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్

ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం ఇచ్చిందని సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ తెలిపారు. సిజెఐగా తన చివరి కార్యక్రమంలో కూడా అమరావతిలోనే కావడం విశేషం అని.. అన్నారు. ఎపి హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కార్యక్రమం లో ముఖ్య అతిథిగా సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ హాజరయ్యారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మరో రెండు రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్నానని, సిజెఐ గా ఇది తన చివరి కార్యక్రమమని తెలియజేశారు.



2 లో..



2 లో..

## పాట్నాలోని గాంధీ మైదానంలో సీఎం ప్రమాణ స్వీకారం

మరోమారు ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్..!
సీఎం ఎవరనేదానిపై అధికారికంగా ఇప్పటికీ వెలువడని ప్రకటన

## ఎర్రకోట పేలుడు.. ఘటనా స్థలంలో

# సైన్యం బుల్లెట్లు..

విచారణ ముమ్మరం
ఘటనా స్థలంలో 9 ఎంఎం బుల్లెట్లు స్వాధీనం
బుల్లెట్లు భద్రతా సిబ్బందివి కావని నిర్ధారణ
రెండు కిలోల అమ్మోనియం నైట్రేట్ వాడినట్లు గుర్తింపు





ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై దర్యాప్తు బృందాలు విచారణను వేగవంతం చేశాయి. ఈ కేసులో కీలక ఆధారాలు లభిం చాయి. ఘటనా స్థలంలో ఫోరెన్సిక్ బృందాలు మూడు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఇవి సైనికులు వాడే 9 ఎంఎం కాట్రిడ్జ్‌లు అని వెల్లడించారు. అయితే, ఆ ప్రదేశంలో ఎలాంటి తుపాకీ లభ్యం కాలేదని స్పష్టం చేశారు.ఘటనా స్థలంలో భద్రతా విధుల్లో ఉన్న పోలీసులు, భద్రతా సిబ్బందికి అందించిన బుల్లెట్లను పరిశీలించామని, స్వాధీనం చేసుకున్న బుల్లెట్లు వారికి సంబంధించినవి కావని పోలీసులు ధ్రువీకరించారు.

## హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద

# కాలిబూడిదైన ఎలక్ట్రిక్ కారు

పార్కింగ్‌లో ఉన్న కారులో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు
ప్రమాదంలో మరో కారు పాక్షికంగా ధ్వంసం
అరగంట శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది
ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు
ప్రమాద కారణాలపై పోలీసుల దర్యాప్తు ప్రారంభం



నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం ఓ ఎలక్ట్రిక్ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి కలకలం సృష్టించాయి. ఈ అగ్నిప్రమాదంలో కారు పూర్తిగా కాలి బూడిదైంది.

2 లో..



2 లో..

## కర్మ హిట్స్ బ్యాక్ ట్వీట్‌పై స్పందించిన కవిత..

జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్, బీజేపీలకు గట్టి షాక్ ఇచ్చాయి. బీఆర్ఎస్ నేతలైతే గెలుపు తమదే అంటూ గట్టి నమ్మకంతో ఉన్నారు.

## మంత్రి తుమ్మల.. నవీన్ భేటీ..

హైదరాబాద్,

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఈరోజు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రి తుమ్మల శుభాకాంక్షలు తెలిపారు.



రాష్ట్ర అభివృద్ధి, నియోజకవర్గ ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి పలు కీలక అంశాలపై ఈ భేటీ సందర్భంగా ఇద్దరు నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పెద్దల మార్గదర్శకత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలువురు స్థానిక నేతలు, పార్టీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి

రాయ్ పూర్ :

ఛత్తీస్ గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. పలువురు గాయపడినట్లు తెలిసింది. ఇరు వైపుల ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని ఎస్పీ జితేంద్ర తెలిపారు. 2026



మార్చి 31 నాటికి ఛత్తీస్ గఢ్ ను మావోయిస్టు రహితంగా రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా గతేడాది భద్రతా బలగాలు భారీ ఆపరేషన్ లను చేపట్టాయి. మావోయిస్టుల లొంగుబాటుకు ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం ఓ విధానాన్ని కూడా ప్రకటించింది. జనజీ వన స్రవంతిలో కలిసిపోతే నెలకు పది వేల రూపాయలు ఇస్తామని తెలిపింది.

## జూబ్లీ జోష్‌తో

# 'స్థానిక' భేరి..!

హైదరాబాద్:

బిహార్ ఎన్నికల్లో ఓటమి నైరాశ్యంతో ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానానికి తెలంగాణలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంచి మెజార్టీతో గెలుపొందడం ఎంతో ఉరట ఇచ్చింది. బిఆర్ఎస్ నుంచి ఈ సీటు ను కైవసం చేసుకోవడం పట్ల పార్టీ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ను, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ మీనాక్షి న టరాజన్‌ను పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అభినందించారు. జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది న నవీన్ యాదవ్‌ను వెంటబెట్టుకొని సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పార్టీ రాష్ట్ర నాయకత్వం శనివారం ఢిల్లీ వెళ్లింది. ఈ బృందం మొదట రాహుల్ గాం ధీతో, ఆ తర్వాత మల్లికార్జున్ ఖర్గేతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్‌తో కలిసి భేటీ అయింది. తెలంగాణలో అధికారంలో ఉన్న కాం గ్రెస్ పార్టీకి ఎంతో ప్రతిష్టాత్మకంగా పరిణమించి న జూబ్లీహిల్స్ స్థానాన్ని గెలుచుకోవడమే కాకుండా ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ సిట్టింగ్ సీటును పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25వేల మాజార్టీతో గెలుపొందడం పట్ల కాంగ్రెస్ పెద్దలు పార్టీ నాయకత్వాన్ని, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ప్రశంసల వర్షం కురిపించినట్టు ఆ పార్టీ వర్గాల సమాచారం. ఈ సందర్భంగా పార్టీ పెద్దలు హర్షం వ్యక్తం చేయడంతో పాటు 'కీప్ ఇటప్, గోహేడ్' అంటూ స్థానిక ఎన్నికలను వెంటనే నిర్వహించాల్సిందిగా సూచించినట్టు తెలిసింది.



# పాట్నాలోని గాంధీ మైదానంలో సీఎం ప్రమాణ స్వీకారం

**మరోమారు ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్..!**

**సీఎం ఎవరనేదానిపై అధికారికంగా ఇప్పటికీ వెలువడని ప్రకటన**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నెల 14న ఫలితాలు వెలువడగా, ప్రస్తుతం నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కోసం ఏర్పాట్లు జరుగు తున్నాయి. ఈ నెల 19న లేదా 20వ తేదీన బీహార్ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇందుకు పాట్నాలోని గాంధీ మైదానం వేదిక కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ మైదానంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని సమాచారం. మరోమారు నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారని ఎన్డీయే కూటమి వర్గాలు పేర్కొన్నాయి. అయితే, నూతన సీఎం ఎవరనే దానిపై ఇప్పటి వరకూ అధికారికంగా ఎన్డీయే కూటమి నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

# ఎర్రకోట పేలుడు.. ఘటనా స్థలంలో సైన్యం బుల్లెట్లు..

**విచారణ ముమ్మరం**

**ఘటనా స్థలంలో 9 ఎంఎం బుల్లెట్లు స్వాధీనం**

**బుల్లెట్లు భద్రతా సిబ్బందివి కావని నిర్ధారణ**

**రెండు కిలోల అమ్మోనియం నైట్రేట్ వాడినట్లు గుర్తింపు**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై దర్యాప్తు బృందాలు విచారణను వేగవంతం చేశాయి. ఈ కేసులో కీలక ఆధారాలు లభించాయి. ఘటనా స్థలంలో ఫోరెన్సిక్ బృందాలు మూడు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఇవి సైనికులు వాడే 9 ఎంఎం కాట్రిడ్జ్‌లు అని వెల్లడించారు. అయితే, ఆ ప్రదేశంలో ఎలాంటి తుపాకీ లభ్యం కాలేదని స్పష్టం చేశారు.ఘటనా స్థలంలో భద్రతా విధుల్లో ఉన్న పోలీసులు, భద్రతా సిబ్బందికి అందించిన బుల్లెట్లను పరిశీలించామని, స్వాధీనం చేసుకున్న బుల్లెట్లు వారికి సంబంధించినవి కావని పోలీసులు ధ్రువీకరించారు. దీంతో భద్రతా బలగాలు వాడే బుల్లెట్లు అక్కడికి ఎలా వచ్చాయనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై స్పష్టత కోసం స్థానికంగా ఉన్న సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలి స్తున్నారు. సోమవారం ఎర్రకోట మెట్రోస్టేషన్ సిగ్నల్ వద్ద జరిగిన ఈ పేలుడులో సుమారు రెండు కిలోల అమ్మోనియం నైట్రేట్‌ను ఉపయోగిం చినట్లు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ అధికారులు నిర్ధారించారు. ఘటనా స్థలం నుంచి ఇప్పటివరకు దాదాపు 40 నమూనాలను సేకరించారు. వీటిలో బుల్లెట్లతో పాటు రెండు వేర్వేరు రకాల పేలుడు పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ఉమర్ నబీతో సంబంధం ఉన్న మరికొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కారులో ఇంకా ఎవరైనా ఉన్నారా, పేలుడు పదార్థాలను ఎక్కడ నింపారనే వివరాలను రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.

హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద కాలిబూడిదైన ఎలక్ట్రిక్ కారు

# పార్కింగ్‌లో ఉన్న కారులో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు

**ప్రమాదంలో మరో కారు పాక్షికంగా ధ్వంసం**

**అరగంట శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది**

**ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు**

**ప్రమాద కారణాలపై పోలీసుల దర్యాప్తు ప్రారంభం**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం ఓ ఎలక్ట్రిక్ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి కలకలం సృష్టించాయి. ఈ అగ్నిప్రమాదంలో కారు పూర్తిగా కాలి బూడిదైంది. మంటల తీవ్రతకు సమీపంలో పార్క్ చేసి ఉన్న మరో కారు కూడా పాక్షికంగా దెబ్బతింది.వివరాల్లోకి వెళితే, నారాయణగూడ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పార్క్ చేసి ఉన్న ఓ ఎలక్ట్రిక్ కారు నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు వ్యాపించాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, సుమారు అరగంట పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువ చ్చారు.ఈ ఘటన కారణంగా ఆ ప్రాంతంలో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గాంధీనగర్, దోమలగూడ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ప్రమాద సమయంలో వాహనంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, సాంకేతిక లోపం ఏమైనా ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఓ సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. ఫోరెన్సిక్ బృందం ఆధారాలు సేకరించిన తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న తరుణంలో ఇలాంటి ఘటనలు వాహనదారుల్లో భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయి.

# కర్మ హిట్స్ బ్యాక్ ట్వీట్‌పై స్పందించిన కవిత..

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్, బీజేపీలకు గట్టి షాక్ ఇచ్చాయి. బీఆర్ఎస్ నేతలైతే గెలుపు తమదే అంటూ గట్టి నమ్మకంతో ఉన్నారు. కానీ, ఫలితం వచ్చిన తర్వాత ఆ పార్టీ నేతలంతా షాక్‌కు గురయ్యారు. సిట్టింగ్ స్థానం తమదే అనుకుని ఎంతో ధీమాతో ఉన్నవారికి ప్రజా తీర్పు మింగుడు పడడం లేదు. అయితే, ఫలితాల రోజు ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన పోస్టు నెట్టింట వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. కర్మ హిట్స్ బ్యాక్ అంటూ ఆమె చేసిన ట్వీట్.. తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఆమె ఎవరిని ఉద్దేశించి ఆ పోస్టు పెట్టారనేది బహిరంగ రహస్యమే అయినా దానిపై తీవ్ర ఆసక్తి నెలకొంది. అయితే, తాజాగా కవిత ఆ పోస్టుపై స్పందించారు. కర్మ హిట్స్ బ్యాక్ అంటూ ఎవరిని ఉద్దేశించి ట్వీట్ చేశారంటూ మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. జై తెలంగాణ అంటూ కవిత సమాధానమిచ్చారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో ప్రజలు చెప్పిన వాటి ఆధారంగానే తాను ఆరోపణలు చేసినట్లు చెప్పుకొచ్చారు. తాను ఏసీ రూమ్‌లో కూర్చొని మాట్లాడడం లేదని.. తన ఆరోపణలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ వివరణ ఇచ్చినందుకు సంతోషమని అన్నారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, గంగుల కమలాకర్ సైతం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిగతా వాళ్లు ఈ ఒరవడిని కొనసాగించాలని ఆకాంక్షించారు. నక్కలగండి ప్రాజెక్టు వ్యవహారంపై జాగృతి చేసిన డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గిందని చెప్పుకొచ్చారు. తనపై బీఆర్ఎస్ వాళ్లు చేసే కామెంట్లకు జాగృతి కార్యకర్తలు కౌంటర్ చేస్తారని హెచ్చరించారు.

# ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకూ సమ ప్రాధాన్యం

## సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్

అమరావతి: అక్షరకలం ప్రతినిధి

ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం ఇచ్చిందని సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ తెలిపారు. సిజెఐగా తన చివరి కార్యక్రమంలో కూడా అమరావతిలోనే కావడం విశేషం అని.. అన్నారు. ఎపి హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కార్యక్రమం లో ముఖ్య అతిథిగా సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ హాజరయ్యారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మరో రెండు రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్నానని, సిజెఐ గా ఇది తన చివరి కార్యక్రమమని తెలియజేశారు. తన స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతి అని..సాంఘీక, ఆర్థిక న్యాయ సాధన కోసం రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచారని అన్నారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభకు అప్పగిస్తూ అంబేద్కర్ చేసిన ప్రసంగం.. ప్రతి న్యాయవాదికి కంఠోపాఠం కావాలని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఓ స్థిర పవిత్రంగా భావించలేదని, కాలానుగుణంగా మార్పులు అవసరమనే భావించారని గవాయ్ పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ముఃం% - భారత బౌలర్ల వీరవిహారం.. సౌతాఫ్రికా-ఎ స్కోర్ ఎంతంటే.. మరిన్ని కనుగొనండి లైఫ్ స్టైల్ వర్క్‌షాప్‌లు కెరీర్ కౌన్సెలింగ్ సర్వీస్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ కోర్స్ వార్తాపత్రిక చందా ఆధ్యాత్మిక కంటెంట్ ఆధ్యాత్మిక పుస్తకాలు బ్రేకింగ్ న్యూస్ టెక్ ట్రెండ్స్ కోర్స్ వార్తాపత్రిక ప్రకటనలు రాశి ఫలాలు సేవ అంశం ప్రాధాన్యతను బట్టి రాజ్యాంగ సవరణ విధానాలను అంబేద్కర్ ఏర్పాటు చేశారని, కొన్ని అంశాల్లో రాజ్యాంగ సవరణ సులభం అని.. కొన్ని అంశాల్లో అది చాలా కఠినం అని.. అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన మరుసటి ఏడాదే మొదటి రాజ్యాంగ సవరణ, రిజర్వేషన్ల అంశంపై రాజ్యాంగానికి మొదట సవరణచేసుకున్నామని చెప్పారు. రాజ్యాంగ సవరణ అంశంపై కేంద్రానికి, సుప్రీం కోర్టుకు మొదట్లో కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడిందని, కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక స్వరూపం అనే భావనను తీసుకొచ్చిందని, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని సవరించరాదని సుప్రీంకోర్టు చెప్పిందని అన్నారు. 1975 వరకూ ఆదేశిక సూత్రాలకంటే ప్రాథమిక హక్కులకే ఎక్కువ ప్రాధాన్యత ఉండేదని, కేశవానంద భారతి కేసు తర్వాత ప్రాథమిక హక్కులతో పాటు ఆదేశిక సూత్రాలకూ సమ ప్రాధాన్యం దక్కిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా గతేడాది ఏడుగురు జడ్జిల సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చిందని, ఎస్సి, ఎస్టి రిజర్వేషన్లలోనూ క్రీమీలేయర్ విధానం ఉండాలన్నది తన అభిప్రాయం అని.. కొన్నేళ్లుగా న్యాయ విద్యలో మహిళలు బాగా రాణిస్తున్నారని సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ స్పష్టం చేశారు.

# పవన్ పేషీలో సురేష్ అనే వ్యక్తి ఎవరూ లేరు...

**వైసీపీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: జనసేన**

**పవన్ పేషీపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని జనసేన ఆగ్రహం**

**వైసీపీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం**

**పేషీలో సురేష్ అనే వ్యక్తి లేరని స్పష్టం చేసిన పార్టీ**

**ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఈ దుష్ప్రచారం అని ఆరోపణ**

**ఆరోపణలు చేసిన, ప్రచురించిన వారిపై కేసులు పెడతామని హెచ్చరిక**

**రంగంలోకి దిగిన జనసేన పార్టీ న్యాయ విభాగం**



హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయంపై వైసీపీ ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తోందని జనసేన పార్టీ తీవ్రంగా ఆరోపించింది. పేషీలో సురేష్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడని, అతడు అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని వైసీపీ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఈ నిరాధార ప్రచారంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు జనసేన ఒక ప్రకటనలో వెల్లడించింది.అసలు ఉప ముఖ్యమంత్రి పేషీలో సురేష్ అనే వ్యక్తి పనిచేయడం లేదని జనసేన స్పష్టం చేసింది. గతంలోనూ అనేక నిరాధార ఆరోపణలు చేసిన వైసీపీ, ఇప్పుడు ఏకంగా ఉప ముఖ్యమంత్రి కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని మండిపడింది. పవన్ కల్యాణ్ నిబద్ధత, పారదర్శ కతపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తించేందుకే ఈ అసత్య ప్రచారానికి పాల్పడుతున్నారని ఆరోపించింది.ఈ తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ పేర్కొంది. నిరాధార ఆరోపణలు చేసిన వారిపై, అలాగే నిజానిజాలు నిర్ధారించుకోకుండా వార్తలను ప్రచురించిన వారిపై కూడా కేసులు నమోదు చేసేందుకు తమ పార్టీ న్యాయ విభాగం సిద్ధంగా ఉందని ఆ ప్రకటనలో హెచ్చరించింది.

# సారీ అండీ... ఇవాళ సండే

**మంత్రి నారా లోకేశ్ ఇంట్రెస్టింగ్ ట్వీట్**

**కొత్త పెట్టుబడుల ప్రకటనపై మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్**

**ఆదివారం సెలవని, ఇండియా-దక్షిణాఫ్రికా మ్యాచ్ చూస్తున్నానని వెల్లడి**

**విశాఖ సీఐఐ సదస్సు భారీ విజయం సాధించిన నేపథ్యంలో ఈ స్పందన**

**సదస్సులో మూడు రోజుల్లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు**

**మొత్తం 613 ఒప్పందాల ద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగాలు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఫలించిందని విశ్లేషణలు**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

భారీ పెట్టుబడుల ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారా?... బ్రేకింగ్ న్యూస్.. క్షమించండి, ఈరోజు ఆదివారం మాకు సెలవు!" అంటూ ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయింది.



"ఇండియా-దక్షిణాఫ్రికా మధ్య మ్యాచ్ ఎంతో ఉత్కంఠగా సాగుతోంది. మేం ఆ మ్యాచ్ చూడటంలో బిజీగా ఉన్నాం" అని ఆయన తన ట్వీట్‌లో సరదాగా పేర్కొన్నారు.విశాఖపట్నంలో మూడు రోజుల పాటు జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు భారీ విజయం సాధించిన నేపథ్యంలో.. రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రానున్నాయని అందరూ ఆశిస్తున్న తరుణంలో లోకేశ్ ఈ విధంగా స్పందించారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడుల వరద పారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక కృషితో ఈ సదస్సు విజయవంతమైంది. ఈ సదస్సులో మొత్తం 613 ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఈ ఒప్పందాల వల్ల భవిష్యత్తులో సుమారు 16 లక్షల మందికి పైగా యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఏపీ అభివృద్ధి అంతా డొల్ల...

**చంద్రబాబు విజన్ ఇదేనా?: జగన్ విమర్శలు**

**ఏపీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై వైసీపీ అధినేత జగన్ విమర్శ**

**పెరుగుతున్న అప్పులు, పడిపోతున్న మూలధన వ్యయంపై ఆందోళన**

**రెండంకెల అభివృద్ధి అబద్ధం, పన్నుల వసూళ్లు నిరాశాజనకం అన్న జగన్**

**జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కేవలం 2.85 శాతం పెరిగాయని వెల్లడి**

**కొద్ది కాలంలోనే రూ.2.06 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ**



హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

వైసీపీ అధినేత జగన్... సీఎం చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ పూర్తిగా విఫలమైందని, ఆదాయం పడిపోతూ అప్పులు భారీగా పెరుగుతున్నాయని ఆరోపించారు. కాగ్ విడుదల చేసిన తాజా గణాంకాలను ఉటంకిస్తూ ఆయన ట్వీట్ చేశారు. "2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగానికి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో చాలా నిరుత్సాహకరమైన వృద్ధిని వెల్లడిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు వేగంగా పెరుగుతాయని టీడీపీ, జనసేన ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు ఇది పూర్తి విరుద్ధంగా ఉంది.టీడీపీ కూటమి ప్రభుత్వ ఆర్థిక పనితీరును ఒక్కసారి పరిశీలిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో, రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో గతేడాదితో పోలిస్తే కేవలం 7.03 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు వినియోగానికి అద్దం పడతాయి. ఈ రెండింటి ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే కేవలం 2.85 శాతం మాత్రమే పెరిగింది.గత రెండేళ్ల (2023-24 నుంచి 2025-26) మొదటి అర్ధభాగంలో రాష్ట్ర సొంత పన్ను రాబడి వార్షిక వృద్ధి రేటు కేవలం 2.75 శాతంగా ఉంది. ఇది మరింత ఆందోళన కలిగించే విషయం. అయినా, రాష్ట్రం అద్భుతమైన ఆర్థిక వృద్ధిని సాధిస్తోందని చంద్రబాబు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. 2024-25లో 12.02 శాతం, 2025-26లో 17.1 శాతం జీఎస్‌డీపీ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని వారు చెబుతున్నారు. ఈ స్థాయిలో వృద్ధి ఉంటే పన్నుల రాబడి కూడా 12 శాతం నుంచి 15 శాతం వరకు పెరగాలి. కానీ వాస్తవ వృద్ధి కేవలం 2.75 శాతం మాత్రమే. మరోవైపు, మూలధన వ్యయం గత రెండేళ్లలో మైనస్ 16 శాతం వార్షిక వృద్ధి రేటుతో క్షీణించడం మరింత బాధాకరం.2019-24 మధ్య ఐదేళ్లలో రాష్ట్ర సొంత పన్ను రాబడి ఏటా సగటున 9.87 శాతం పెరిగింది. జీఎస్‌డీపీ వృద్ధి 10.23 శాతంగా నమోదైంది. ఆ గణాంకాలకు, ఇప్పటి వృద్ధికి పొంతన లేదు. మరి ఇంత తక్కువ రాబడి వృద్ధితో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు ఎలా చెప్పగలరు? ఈ ప్రభుత్వ హయాంలో వేగంగా దూసుకుపోతున్నది ఒక్క అప్పుల విషయంలోనే. ఇప్పటివరకు టీడీపీ కూటమి ప్రభుత్వం రూ. 2,06,959 కోట్లను అప్పుగా తీసుకుంది లేదా ఒప్పందాలు చేసుకుంది. ఇది గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పులో 62 శాతం అని గణాంకాలు చెబుతున్నాయి" అని జగన్ తన ట్వీట్ లో వివరించారు.

# సామాజిక మాధ్యమాలలో వ్యక్తిత్వ హననం దురదృష్టకరం: చంద్రబాబు

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైనదని, డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఒక సాధారణ వ్యక్తి మన దేశానికి ప్రధానమంత్రి కాగలిగారంటే, అది మన రాజ్యాంగం కల్పించిన వెసులుబాటు వల్లే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళగిరిలో ఏపీ హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. 'ప్రజాస్వామ్యం గాడి తప్పినప్పుడు న్యాయ వ్యవస్థ దానిని సరిదిద్దుతోంది. మీడియా రంగంలో ఇటీవల చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. సోషల్ మీడియాలో అందరూ రచయితలే, అందరూ సంపాదకులే. అయితే, సామాజిక మాధ్యమాలను వ్యక్తిత్వ హననానికి ఉపయోగించడం దురదృష్టకరం. ఆర్థిక సంస్కరణలు దేశ దిశనే మార్చేశాయి. 2014లో ప్రపంచంలో 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న మనం ఇప్పుడు నాలుగో స్థానానికి చేరుకున్నాం. వచ్చే ఏడాది మూడో స్థానానికి, 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది లక్ష్యం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# 141 స్థానాల్లో పోటీచేసి 25 సీట్లే గెలిచిన లాలూ పార్టీ

సీమాంచల్,

:బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల వైచిత్రం గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈసారి సీట్ల రేసులో ఏకైక అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. కానీ ఓట్ల రేసులో నంబర్ 1 స్థానంలో ప్రతిపక్ష ఆర్‌జేడీ నిలవడం గమనార్హం. అత్యధికంగా 89 సీట్లను సాధించిన బీజేపీకి 20.8 శాతం ఓట్లే పడగా, 25 సీట్లకు పరిమితమైన ఆర్‌జేడీకి ఏకంగా 23 శాతం ఓట్లు పడ్డాయి. 2020 ఎన్నికల్లోనూ దాదాపు ఇంతే శాతం ఓట్లను లాలూ పార్టీ పొందింది. ఓట్ల శాతం చెక్కుచెదరనప్పటికీ, సీట్ల సంఖ్య భారీగా తగ్గిపోవడం అనేది ఆర్‌జేడీకి ఆందోళన కలిగించే అంశం. మొత్తం మీద బిహార్ అధికార పీఠం కోసం జరిగిన పోరులో మరోసారి లాలూ–తేజస్విలను దురదృష్టమే వెంటాడింది. విపక్ష మహా ఘట్బంధన్ కూటమికి పెద్ద దిక్కు ఆర్‌జేడీ. ఈసారి ఆ పార్టీ 143 సీట్లలో పోటీ చేయగా, 25 సీట్లనే గెలుచుకోగలిగింది. రాష్ట్రంలో 23 శాతం ఓట్లను ఆర్‌జేడీ పొందింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ 144 స్థానాల్లో పోటీచేసి, 75 సీట్లను కైవసం చేసుకుంది. ఆనాడు ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన ఆర్‌జేడీకి 23.11 శాతం ఓట్లు పడ్డాయి. ఈ లెక్కన గత ఎన్నికల కంటే ఈసారి లాలూ



పార్టీకి ఓట్లు కొంతమేర తగ్గాయి. అయినప్పటికీ ఓట్ల వాటాలో నంబర్ 1 స్థానంలోనే నిలవడం విశేషం. ఓట్ల వాటా పెద్దగా చెక్కు చెదరనప్పటికీ, సీట్ల సంఖ్య 75 నుంచి 25కు తగ్గిపోవడం అనే అంశం ఆర్‌జేడీ వర్గాలను తీవ్ర నిరాశకు గురిచేసింది. 2010 అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ పార్టీకి ఇంతకంటే దారుణంగా 22 సీట్లే వచ్చాయి. మళ్లీ ఈసారి అంతటి కనిష్ఠ స్థాయికి సీట్లు తగ్గిపోవడం లాలూ–తేజస్విలను షాక్‌లోకి నెట్టేసింది. కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేసి దాదాపు 43 లక్షల ఓట్లను పొందింది. హస్తం పార్టీ గత ఎన్నికల్లో 19 సీట్లను సాధించగా, ఈసారి 6 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్‌కు 2010 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతకంటే అధ్వానంగా 4 సీట్లే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ఆర్‌జేడీకి 1.15 కోట్ల ఓట్లు పడ్డాయి. బీజేపీకి దాదాపు 1 కోటి ఓట్లు పడ్డాయి. బీజేపీ కంటే ఆర్‌జేడీకి 15 లక్షల ఓట్లు ఎక్కువగా వచ్చాయి. బీజేపీకి అత్యధికంగా 89 అసెంబ్లీ సీట్లు వచ్చినా, ఆర్‌జేడీ కంటే తక్కువ ఓట్లు ఎందుకు పడ్డాయి ? అంటే, బీజేపీ 101 స్థానాల్లోనే పోటీచేయగా, ఆర్‌జేడీ 143 సీట్లలో పోటీ చేసింది. బీజేపీ కంటే 42 ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడంతో ఆర్‌జేడీ సాధించిన ఓట్ల సంఖ్య పెరిగింది. బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డీఏ కూటమి 202 సీట్లు సాధించింది. ఇది నాలుగింట మూడు వంతుల మెజారిటీ. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి 200 మార్కును దాటడం ఇది రెండోసారి. 2010 ఎన్నికల్లో ఏకంగా 206 సీట్లను సాధించిన రికార్డు దానికి ఉంది. ఈ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఐదు స్థానాలను, బహుజన్ సమాజ్ పార్టీ ఒక స్థానాన్ని గెల్చుకున్నాయి. ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ విస్తృత ప్రచారం చేసినప్పటికీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్ ఎన్నికల ఫలితాలను తిరస్కరించారు. ఎన్నికల్లో ప్రారంభం నుంచి తమకు అన్యాయమే జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని వెల్లడించారు. బిహార్ ఎన్నికల ఫలితాలు ఇలా ఎందుకొచ్చాయో తెలుసుకునేందుకు లోతుగా అధ్యయనం చేస్తామని కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు. దీని వెనుక దాగిన అసలు కారణాలను తెలుసుకొని తీరుతామన్నారు. బిహార్ ఎన్నికల ఫలితాలు అనేవి పట్టపగలు జరిగిన దోపిడీ లాంటివని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఆరోపించారు. కొందరు దొంగలు దాక్కొని దొంగతనానికి పాల్పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి, ఎన్నికల సంఘం కలిసి పెద్ద ఎత్తున ఓట్ల దొంగతనానికి పాల్పడి బిహార్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేశారు" అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ ఆరోపించారు.




## అతి తక్కువ మెజారిటీతో గెలిచిన పలువురు

### బిహార్ ఎన్నికల్లో కీల పరిణామం

సీమాంచల్,

ఎన్నికల్లో గెలిచి.. అధికారాన్ని చేపట్టాలి అంటే చాలా కష్టపడాలి. కొన్నిసార్లు సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ అంచనాలు అన్నీ మనవైపే ఉన్నా.. విజయం మాత్రం ప్రత్యర్థి వశమైన సంఘటనలు ఎన్నో ఉంటాయి. ఒకసారి విజయం సాధిస్తే.. 5 ఏళ్ల పాటు ఆ కుర్చీలో కూర్చునే అవకాశం ఉంటుంది. అయితే ప్రతీ ఎన్నికలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలై విజయానికి దూరమైన వారు చాలా మందే ఉంటారు. ఇక వారిపై గెలిచిన వారు మాత్రం ఊపిరి పీల్చుకుంటారు. స్వల్ప ఓట్లతో గెలిచినవారు అది తమ లక్ అనుకుంటే.. ఓడిన వారు మాత్రం.. తమ తలరాత అనుకుంటూ ముందుకు సాగుతారు. అయితే ప్రస్తుతం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇలాంటి సంఘటనలే పలు నియోజకవర్గాల్లో కనిపించాయి. ఈ బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కొన్ని చోట్ల.. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి.. తుది ఓటు లెక్క పూర్తయ్యే వరకు కొన్ని నియోజకవర్గాల్లో నువ్వా–నేనా అనే రేంజ్‌లో అభ్యర్థులకు ఓట్లు రావడం గమనార్హం. చివరికి స్వల్ప తేడాతోనే గెలిచిన వారు చాలా మంది ఉన్నారు. సందేశ్ నియోజకవర్గంలో ఆర్జేడీ అభ్యర్థి దీపు సింగ్‌పై జేడీయూ అభ్యర్థి రాధా చరణ్ సా.. కేవలం 27 ఓట్లతో గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. విజేతకు 80,598 ఓట్లు రాగా.. ఓడిపోయిన అభ్యర్థి 80,571 ఓట్లు సాధించారు. ఇక రామ్‌గఢ్ సీటులో బీజేపీ అభ్యర్థి అశోక్ కుమార్ సింగ్‌పై బీఎస్పీ అభ్యర్థి సతీష్ కుమార్ సింగ్ యాదవ్.. కేవలం 30 ఓట్లతో విజయం సాధించి శాసనసభలో అడుగుపెట్టనున్నారు. అయితే బిహార్ ఎన్నికల్లో బీఎస్పీకి ఏకైక విజయాన్ని అందించిన సీటు ఇదే కావడం గమనార్హం. ఇక అగియాన్ స్థానంలో సీపీఐఎంఎల్ అభ్యర్థి శివ్ ప్రకాష్ రంజన్‌పై బీజేపీ అభ్యర్థి మహేష్ పాశ్వాన్ 95 ఓట్లతో గెలిచారు. ఢాకా నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి పవన్ కుమార్ జైస్వాల్‌పై.. ఆర్జేడీ అభ్యర్థి ఫైసల్ 178 ఓట్లతో విజయం సాధించారు. ఇక ఫోర్బ్‌గంజ్ సీటులో.. బీజేపీ అభ్యర్థి విద్యా సాగర్ కేశరిపై కాంగ్రెస్ నేత మనోజ్ బిశ్వాస్ 221 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. బిహార్‌లో ఏకపక్షంగా ఎన్డీఏ కూటమి రికార్డు స్థాయిలో 200కు పైగా స్థానాలు గెలుచుకుని అధికారాన్ని చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. మొత్తం 243 స్థానాల్లో 203 స్థానాల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించగా.. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ కేవలం 35 స్థానాలకే పరిమితమై దారుణమైన పరాజయాన్ని చవిచూసింది. ఇక ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన సురాజ్ పార్టీ ఎక్కడా ప్రభావం చూపలేకపోయింది. మరోవైపు.. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఆల్ ఇండియా మజ్లిస్–ఎ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం).. సీమాంచల్ ప్రాంతంలో కొంతవరకు తమ ఉనికిని చాటుకుని 5 సీట్లతో.. ప్రాంతీయంగా ఓట్లను చీల్చగలిగింది.


## పారిశ్రామిక ప్రతినిధులతో సిఎం చంద్రబాబు బిజీ

విశాఖపట్టణం,

విశాఖపట్టణంలో రేపు, ఎల్లుండి జరగనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి కీలక వేదికగా మారనుంది. సీఐఐ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి ముందుగా, ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోని ప్రముఖ కంపెనీల చైర్మన్లు, సీఈఓలు, విదేశీ రాయబారులతో భేటీ కానున్నారు. సాయంత్రం వివిధ కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకోనున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో పెట్టుబడులను



ఆకర్షించి, ఉపాధి అవకాశాలను సృష్టించే లక్ష్యంతో జరుగుతుంది. విశాఖ ఆర్థిక ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధికి ఈ సదస్సు ఊతమిస్తుంది. ఉదయం 10 గంటలకు నోవోటెల్ హోటల్‌లో ఇండియా–యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై పారిశ్రామిక ప్రతినిధులతో చర్చిస్తారు. "పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్: ఇండియా–యూరప్ కోఆపరేషన్ ఫర్ సస్టైనబుల్ గ్రోత్" అనే అంశంపై ఈ చర్చలు రాష్ట్రంలో పర్యావరణ హిత పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతాయి. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో భేటీలు రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులను పెంచే అవకాశం కల్పిస్తాయి. సీఎం చంద్రబాబు ఎస్పీపీ పంప్స్ ఎండీ అలోక్ కిర్లోస్కర్, రెన్యూ పవర్ చైర్మన్ సుమిత్ సిన్హా, మురుగప్ప గ్రూప్ చైర్మన్ అరుణ్ అలగప్పన్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చైర్మన్ రాహుల్ ముంజాల్ వంటి ప్రముఖులతో




సమావేశమవుతారు. ఈ భేటీలు రాష్ట్రంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిన్యూవబుల్ ఎనర్జీ, టెక్నాలజీ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేస్తాయి. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని, విశాఖ ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశాలను వివరిస్తారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దిశానిర్దేశం చేస్తుంది. సీఐఐ నేషనల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో చంద్రబాబు హాజరై, రాష్ట్ర పారిశ్రామిక విధానాలను ప్రముఖులతో చర్చిస్తారు. ఈ సదస్సు ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విశాఖలో జరిగే ఈ కార్యక్రమాలు రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో కొత్త అధ్యాయాన్ని తెరుస్తాయి.

## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

### బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు
### అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
### కుల రాజకీయాలను తిరస్కరించింది
### సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

నర్మదా,

: వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు. 'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు. గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి– అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో



పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

## 3 రోజుల్లో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు

### విశాఖ సదస్సు అంచనాలకు మించి రాబడులు
### 16.31 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశం
### సిఎం చంద్రబాబు సమక్షంలోనే ఒప్పందాలు
### విజయవంతంగా ముగిసిన సీఐఐ సదస్సు

అమరావతి,

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో విశాఖ సాగర తీరం సరికొత్త చరిత్రను లిఖించింది. రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన 30వ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి అద్భుత విజయం సాధించింది. రాష్ట్రానికి పెట్టుబడుల సునామీని తీసుకొచ్చింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో ఏకంగా రూ.13,25,716 కోట్ల విలువైన పెట్టుబడులపై ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 16,31,188 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. వాస్తవానికి ఈ సదస్సును రెండు రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం మొదట భావించింది. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసింది. అయితే, పారిశ్రామికవేత్తల నుంచి అనూహ్య స్పందన రావడంతో సదస్సును మరో రోజు పొడిగించాల్సి వచ్చింది. పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థలు భారీగా తరలిరావడంతో అంచనాలను మించి ఏకంగా 30 శాతం అధికంగా, అంటే రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ప్రభుత్వ వర్గాల్లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. క్రమం తప్పకుండా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశాలు నిర్వహిస్తూ పరిశ్రమలకు శరవేగంగా అనుమతులు మంజూరు చేశారు. దీనికి కొనసాగింపుగా, రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి స్వయంగా సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలను సదస్సుకు ఆహ్వానించారు. ఈ కృషి ఫలించి భాగస్వామ్య సదస్సు రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ పెట్టుబడుల మేళాలో సింహభాగం ఒప్పందాలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే జరగడం విశేషం. మొత్తం 123 ఎంఓయూల ద్వారా రూ.7,63,210 కోట్ల పెట్టుబడులు సీఎం సమక్షంలోనే ఖరారయ్యాయి. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా ఇతర



మంత్రులు కూడా తమ వంతు కృషి చేసి 490 ఎంఓయూల ద్వారా రూ.5,62,506 కోట్ల పెట్టుబడులను సాధించారు. సదస్సులో తొలి రోజు రూ.3.65 లక్షల కోట్లు, రెండో రోజు రూ.3.49 లక్షల కోట్లు, చివరి రోజు రూ.48,430 కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి. ఈ సదస్సు ద్వారా మొత్తం 12 కీలక రంగాల్లోకి పెట్టుబడుల ప్రవాహం రానుంది. ఇందులో ఇంధన, పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాలు అత్యధిక పెట్టుబడులను ఆకర్షించాయి. మొత్తం మీద, విశాఖ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వానికి లభించిన గొప్ప విజయంగా నిలుస్తోంది. ఈ ఒప్పందాలు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలిస్తే రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం మారడంతో పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# రాహుల్ రాజకీయ అపరిపక్వత

బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పులో విపక్షం పట్ల విముఖత ప్రతిబింబించింది. అధికార కూటమికి 202 సీట్లు లభించడం అన్నది లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రతిపక్ష కూటమి మహాగఠ్ బంధన్‌కు కేవలం 35 సీట్లు మాత్రమే లభించం ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించినా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. ప్రక్రియ మొత్తం తప్పుగా సాగిందన్నారు. బిహార్ ఎన్నికల వార్తలు, ఎన్నికల పరిణామాల విశ్లేషణలు, కథనాలు నివేదించడంలో మీడియా ఎప్పటికప్పుడు వివరిస్తున్నా రాహుల్ మాత్రం మాయలో న ఉంచి బయటపడడం లేదు. కులాభిమానాల ప్రాతిపదికన ప్రజలు ఓటు వేస్తారనడానికి లేదు. నితీశ్ కుమార్‌కు నష్టదాయకమయ్యేలా ప్రభుత్వ వ్యతిరేకత కనిపించలేదు. జన్ సురాజ్ నాయకుడు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నాలు కూడా ఫలించలేదు. అయితే ఓటర్లు ఆయన్ను కొత్తగా రంగంలోకి వచ్చిన నాయకుడు గా మాత్రమే పరిగణించారు. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజల విషయాలను ప్రస్తావించడంలో కరాహుల్ విఫలం అయ్యారు. ఇరవై సంవత్సరాల నితీశ్ కుమార్ ప్రభుత్వ పాలనను కూడా గుర్తు చేసుకున్నారు. అయితే అనేక రంగాలలో నితీశ్ పాలనా తీరును కూడా ప్రజలు గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బిహారీలు ఓటు వేసిన తీరుతెన్నులకు ఎవరూ సహేతుకమైన వివరణ ఇవ్వలేకపోతున్నారు. బిహార్ ప్రజలను ఒక ప్రత్యామ్నాయ దార్శనికతతో ఉత్తేజితులను చేయడంలోను, మార్పునకై ఒక ప్రగాఢ ఆకాంక్షను వారి మనసుల్లో నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చేలా కార్యకర్తలను పురిగొల్పకపోతే ప్రయోజనమేముంది. బిహార్‌లో భారతీయ జనతాపార్టీకి, జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి అటువంటి సంస్థాగత దన్ను ఉన్నదని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని రీతిలో రుజువు చేశాయి. ఎన్నికలు సమీపించిన తరుణంలో బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇకపోతే హామీలు కూడా బాగా పనిచేశాయి. రూ.10వేల నగదు బదిలీ ఓటర్లకు లంచంగా ఇవ్వడమే, సందేహం లేదు. అధికార కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త ప్రభుత్వం ఆ వాగ్దానాలు అన్నిటినీ నెరవేరుస్తుందా? చూడాలి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మహిళలు, అత్యంత వెనుకబడిన వర్గాల ఓట్లు పెద్ద ఎత్తున పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో పురుషులతో (62.8) పోలిస్తే ఓటేసిన మహిళల శాతం (71.6) దాదాపు 9 శాతం ఎక్కువ. ఏవీటిలో ఎక్కువ శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులకే పడ్డాయి. ముఖ్యంగా.. ఎన్నికలకు ముందు ఆగస్టు 29న నితీశ్ సర్కారు ప్రకటించిన 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను గేమ్ చేంజర్‌గా చెప్పొచ్చు. ఆ పథకం కింద.. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు వ్యాపారం చేసుకోవడానికి సీడ్‌మనీ కింద రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారు. 1.4 కోట్ల మంది బిహారీ మహిళలకు ఈ సొమ్ము సరిగ్గా ఎన్నికలకు ముందు అందింది. అలాగే.. బాలికలకు ఉచిత విద్య, సైకిళ్లు, యూనిఫారాల వంటి పథకాలు, వితంతు పింఛన్ల పెంపు వంటి పథకాలతో మహిళల ఓట్లు పెద్ద ఎత్తున ఎన్డీయేకిపడ్డాయి. ముస్లింలు, యాదవుల(ఎంవై) ఓట్లపై కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గట్టిగా నమ్మకం పెట్టుకుంటే.. వారికి దీటుగా ఎన్డీయే కూటమి మహిళలు–ఈబీసీలు మంత్రాన్ని పఠించింది. బీజేపీ ఒకవైపు సంప్రదాయ అగ్రకులాలవారి ఓట్లపై దృష్టి సారించగా.. జేడీయూ కుర్మీలు, ఈబీసీల ఓట్లపై దృష్టి సారించిందిమరోవైపు.. కూటమిలోని లోక్‌జనశక్తి, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందుస్థానీ అవామ్ మోర్చా పార్టీలు దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లను రాబట్టడంలో కీలకపాత్ర పోషించాయి. సీమాంచల్ ప్రాంతంలో ముస్లింల ఓట్లు అత్యధికంగా మజ్లిస్



పార్టీకే పడ్డాయి. ముస్లిం ఓట్లలో చీలిక.. మహాగఠ్‌బంధన్ కు బలమైన పట్టున్న ప్రాంతాల్లో కూడా ఓటమికి కారణమైంది. ఆర్జేడీకి కోర్ ఓట్ బ్యాంకు అయిన యాదవుల ఓట్లు సైతం ఈసారి చీలి.. కొందరు ఎన్డీయేవైపు మొగ్గుచూపినట్టు సమాచారం. తొలగని జంగిల్‌రాజ్ భయం: బిహార్ ఓటర్లలో చాలామందికి.. ఒకప్పటి జంగిల్ రాజ్ భయం ఇంకా తొలగిపోలేదు. బిహారీలనగానే ఇతరప్రాంతాల్లో ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని.. నితీశ్ పాలనతో ఆ మరక పోయి, బిహార్‌ను గౌరవంగా చూస్తున్నారనే భావన చాలా మంది బిహారీల్లో ఉంది. ఎప్పటిలాగానే ఈసారి కూడా బిహార్‌లో మోదీ మ్యాజిక్ కొనసాగింది. ఆయన సభలు, సంక్షేమ పథకాలు.. తటస్థంగా ఉన్న ఓటర్లను ఎన్డీయే వైపు సంఘటితం చేయడంలో కీలకపాత్ర పోషించాయి. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 13 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పట్నాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. చొరబాటుదారులకు ఆర్జేడీ–కారగ్రెస్ మద్దతు ఉందని.. ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకుతిన్నాయని, ఆటవిక పాలన కొనసాగించాయని పదేపదే గుర్తుచేశారు. రాష్ట్రంలోని పెద్దలందరూ ఆర్జేడీ పాలనలో సాగిన అరాచకాల గురించి ఈ తరం యువతకు తెలపాలని పిలుపునిచ్చారు. దీనిపై విస్తృతంగా జరిగిన చర్చ ఓటర్లపై బాగా ప్రభావం చూపింది. ఇవన్నీ విశ్లేషించని రాహుల్ తనదైన ర ఈతిలో విమర్శలు చేయడం ఆయన రాజకీయ అపరిపక్వతను సూచించింది.

# '5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సిందే

## లేకుంటే పరువు నష్టం దావా వేస్తా'

## బీబీసీకి డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం

న్యూఢిల్లీ

ప్రముఖ అంతర్జాతీయ వార్తా ప్రసార సంస్థ బీబీసీ తనకు క్షమాపణలు చెప్పినా ఆ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. బీబీసీపై బిలియన్ నుంచి 5 బిలియన్ల డాలర్ల వరకు పరువు నష్టం దావా వేయనున్నట్లు ట్రంప్ వెల్లడించారు. వచ్చే వారం కేసు వేయనున్నట్లు చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ ఎయిర్?ఫోర్స్? వన్?లో మాట్లాడుతూ, బీబీసీ ఇప్పటికే తనకు క్షమాపణ చెప్పింది కానీ పరిహారం చెల్లించడానికి నిరాకరించిందన్నారు. అందుకే వచ్చే వారం పరువు నష్టం దావా వేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.మేము బీబీసీ మీద దావా వేస్తాం. మేము వారిపై 1–5 బిలియన్ డాలర్ల మేర దావా వేస్తాం. బహుశా వచ్చే వారం ఎప్పుడైనా ఈ దావా వేస్తాం. మనం అలానే చేయాలి. ఎందుకంటే వారు మోసం చేశారు. నా నోటి నుంచి వచ్చిన పదాలను మార్చారు. తప్పుడు అర్థం వచ్చేలా దాన్ని పబ్లిష్ చేశారు. చివరకు అది ఎడిటింగ్ లోపం చెప్పి క్షమాపణలు అడిగారు. కానీ నాకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించడానికి నిరాకరించారు. అందుకే వారిపై దావా వేయాలని ఆలోచిస్తున్నా. ఈ విషయంపై త్వరలోనే బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో మాట్లాడుతానని అన్నారు. బీబీసీ తప్పుగా ఎడిట్? చేసిన క్లిప్?ను ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పి, పరిహారం చెల్లించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గతంలోనే ట్రంప్ న్యాయవాదులు హెచ్చరించారు. ఇందుకోసం శుక్రవారం రాత్రి 10 గంటల వరకు గడువు ఇచ్చారు.ట్రంప్? 2021 జనవరి 6న ఓ ప్రసంగం చేశారు. అందులో అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'ఫైట్? లైక్ హెల్?' అని చెప్పారు. కానీ బీబీసీ ఆ మాటలను తప్పు అర్థం వచ్చేలా మార్చింది. డొనాల్డ్? ట్రంప్ హింసాత్మక చర్యలకు ప్రత్యక్షంగా పిలుపునిచ్చారు అనే తప్పుడు అభిప్రాయం కలిగేలా చేసింది. దీనితో వివాదం చెలరేగింది.చివరకు బీబీసీ తన తప్పును ఒప్పుకుంది. ఆ తప్పుడు ఎపిసోడ్?ను ఉపసంహరించుకున్నట్లు బీబీసీ తెలిపింది. ఆ తరువాత బీబీసీ డైరెక్టర్? జనరల్? టిమ్ డేవి, న్యూస్ చీఫ్? డెబోరా టర్నెస్? రాజీనామాలు చేయాల్సి వచ్చింది. చివరికి బీబీసీ ఛైర్మన్ సమీర్ షా క్షమాపణలు చెబుతూ వైట్?హౌస్?కు వ్యక్తిగతంగా లేఖ పంపారు. బీబీసీ న్యాయవాదులు ట్రంప్ న్యాయబృందాన్ని కూడా సంప్రదించారు. అయితే తప్పు చేసినందుకు క్షమాపణలు చెప్పిన బీబీసీ, పరువు నష్టం దావాకు ఆస్కారం లేదని తేల్చిచెప్పింది. దీనితో ట్రంప్?నకు చిర్రెత్తుకు వచ్చింది. 'బీబీసీ ప్రజలను మోసం చేసిందంటూ' ధ్వజమెత్తారు. పరువు నష్టం దావా వేయకపోతే, ఇతరుల విషయంలోనూ వార్తా సంస్థలు ఇలానే ప్రవర్తించే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.ట్రంప్ దావా వేస్తామని చెప్పినప్పటికీ కొన్ని చట్టపరమైన అడ్డంకులు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. యూకేలో పరువు నష్టం కేసు దాఖలు చేయడానికి ఇప్పటికే గడువు ముగిసింది. ఎందుకంటే సదరు డాక్యుమెంటరీ ప్రసారం అయ్యి ఒక ఏడాది గడిచిపోయింది. పైగా యూకేలో పెద్ద మొత్తంలో (1–5 బిలియన్ డాలర్లు) పరిహారం అందించడం చాలా అరుదు. పైగా బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీ వల్ల తన పరువుకు నష్టం కలిగిందని నిర్ధరించడం చాలా కష్టం అని నిపుణులు చెబుతున్నారు.

# అమెరికాలో తెలంగాణ కనెక్ట్స్ కార్యక్రమం

## రాష్ట్రానికి పెట్టుబడులు లక్ష్యంగా ముందుకు

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో అమెరికాలోని పలు నగరాల్లో తెలంగాణ కనెక్ట్స్ 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీన్ని లక్ష్యం విదేశాలలో ఉన్న పెద్ద పెట్టుబడిదారులను, అక్కడ స్థిరపడిన తెలుగు ఎన్నారైలను తెలంగాణంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించడమే. తెలంగాణ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోంది, ఇక్కడ పెట్టుబడులు పెడితే ఎంత లాభం ఉంటుందో ఈ కార్యక్రమాల్లో వివరిస్తున్నారు. ఈ కార్యక్రమం అమెరికాలోని న్యూ మెక్సికో, న్యూజెర్సీ, వర్జీనియా, నార్త్ కరోలినా నగరాలలో జరుగుతుంది. నవంబర్ 21 న్యూ మెక్సికో, నవంబర్ 25న న్యూజెర్సీ, నవంబర్ 29న వర్జీనియా, డిసెంబర్ 2 నార్త్ కరోలినాలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. డిసెంబర్ 6న అట్లాంటాలో పెద్ద సదస్సు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్, జార్జియాలోని భారత కాన్సుల్ జనరల్ రమేష్ బాబు లక్ష్మణన్ హాజరుకానున్నారు. డాక్టర్ ఖాన్ తమ ప్రసంగంలో తెలంగాణలో ఉన్న పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని వివరిస్తారు. రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామిక, ఆర్థిక రంగాలతో లోతైన సహకారాన్ని పెంచేందుకు ఆయన ప్రోత్సహిస్తారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే అత్యంత ప్రగతిశీల, వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా అవతరించిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రం పెట్టుబడిదారులకు ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తోంది.

# కూరగాయల సాగుకు ప్రోత్సహం

## కొత్తగా 10 వేల ఎకరాల్లో సాగు

## రైతులపై రూ.9,600 నేరుగా సబ్సిడీ

## రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు!

హైదరాబాద్,

: రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025%–%26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు%–%విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. సిద్దిపేట ములుగు, హైదరాబాద్ జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నర్సరీలు ఈ ప్రాజెక్ట్ కోసం నాట్లు సిద్ధం చేస్తున్నాయి. రైతులకు అవసరమైన విత్తనాలను కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుంది. రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంచి మార్కెట్లలో ధరలను స్థిరంగా ఉంచేందుకు ఈ ప్రోత్సాహక పథకం కీలకమవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది.

# పౌరులకు బలమైన ఈసీ అవసరం

## బీహార్ ఎన్నికలపై స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

చెన్నై,

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. ముఖ్యంగా 202 సీట్లతో ఎన్డీఏ ఘన విజయాన్ని దక్కించుకోగా.. మహాగఠ్‌బంధన్ ఘోర పరాభవం పాలైంది. ఈ నేపథ్యంలో.. తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ తన ప్రత్యేక విశ్లేషణను ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. ఈ ప్రకటనలో ఆయన విజయం సాధించిన నితీష్ కుమార్‌కు అభినందనలు తెలుపుతూనే.. ఎన్నికల్లో గెలిచేందుకు తీవ్రంగా కష్టపడిన తేజస్వీ యాదవ్‌పై ప్రశంసలు కురిపించారు. మరోవైపు భారత ఎన్నికల సంఘం పని తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దీంతో ఈ విషయం కాస్తా జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. "బీహార్ ఎన్నికల్లో నిర్ణయాత్మక విజయం సాధించిన సీనియర్ నాయకులు నితీష్ కుమార్ గారికి నా అభినందనలు. బీహార్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షిస్తున్నాను. అదే విధంగా అలసిపోకుండా ప్రచారం చేసిన యువ నాయకులు తేజస్వి యాదవ్‌ను కూడా అభినందిస్తున్నాను" అని స్టాలిన్ మొదట పేర్కొన్నారు. ఆ తర్వాత ఫలితాలు ఈసీఐ దుశ్చర్యలను కడిగిపారేయవని చెప్పారు. ఈసీఐ ప్రతిష్ట ప్రస్తుతం పాతాళానికి చేరిందని చెప్పారు. ఈ దేశ పౌరులు ఒక బలమైన, నిష్పక్షపాతమైన ఎన్నికల సంఘాన్ని కోరుకుంటున్నారని వివరించారు. ఓడిపోయిన వారిలో కూడా విశ్వాసాన్ని నింపే విధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలని స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీహార్ ఎన్నికల ఫలితాల ద్వారా అందరూ నేర్చుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన పాఠాలు ఉన్నాయని చెప్పిన సీఎం స్టాలిన్.. వాటిని విశ్లేషించారు. ఎన్నికల ఫలితాలు నాలుగు ప్రధాన అంశాలను ప్రతిబింబిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందులో ఒకటి సంక్షేమ పథకాల అమలని, రెండోది సామాజిక, సైద్ధాంతిక కూటములని తెలిపారు. ఇక మూడోది స్పష్టమైన రాజకీయ సందేశమని, నాలుగోది చివరి ఓటు పడే వరకు అంకిత భావంతో కూడిన నిర్వహణ ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఫలితాల నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలను ఇండియా కూటమి నాయకులు అర్థం చేసుకోగల సమర్థులు అని.. రాబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి వ్యూహాత్మకంగా ప్రణాళికలు రూపొందించగలరని స్టాలిన్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఒకవైపు విజేతను అభినందిస్తూనే.. మరోవైపు ఎన్నికల ప్రక్రియ యొక్క అత్యున్నత సంస్థ పని తీరుపై ఇంత తీవ్రంగా వ్యాఖ్యానించడం ద్వారా స్టాలిన్ దేశంలో ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఈ వ్యాఖ్యలు రాబోయే ఎన్నికల్లో విపక్షాల ఉమ్మడి వ్యూహం, ఈసీఐ పారదర్శకతపై దృష్టి పెట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

## అనుకోకుండా జరిగిన ప్రమాదమే

## జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి

## ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హోంశాఖ

శ్రీనగర్,

శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన భారీ పేలుడు ఉగ్రవాదుల దాడి కాదని.. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగిందని జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటనం సంభవించిందని.. ఈ ఘటనలో తొమ్మిది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారని తెలిపారు. మరోవైపు పీపుల్స్–యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. కానీ డీజీపీ మాత్రం ఇది అబద్ధం అని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుతీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మరణించగా.. 29 మంది గాయపడ్డారు. భారీ పేలుడు కారణంగా ఈ ఘటన వెనుక ఉగ్ర కుట్ర ఉండవచ్చు అనే ఊహాగానాలు వ్యాపించాయి. అయితే ఈ ఊహాగానాలను జమ్మూ కాశ్మీర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) నలిన్ ప్రభావత్ పూర్తిగా తోసిపుచ్చారు. డీజీపీ నలిన్ ప్రభావత్ మీడియాతో మాట్లాడుతూ.. "ఈ పేలుడు ఉగ్రవాదులు చేసిన దాడి కాదు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగింది" అని స్పష్టం చేశారు. పేలుడుకు సంబంధించిన పరిస్థితులను, దర్యాప్తు వివరాలను ఆయన మీడియాకు వివరించారు.నౌగామ్ పోలీస్ స్టేషన్‌లోని అధికారులు ఇటీవల హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఛేదించిన ఉగ్ర మాడ్యూల్‌కు సంబంధించిన కీలకమైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో ఉన్న ఈ పేలుడు పదార్థాల నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం శాంపిల్స్ (నమూనాలు) తీస్తున్న సమయంలోనే ఊహించని విధంగా భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ప్రమాదంలో పోలీస్ స్టేషన్ భవనం దెబ్బతినడమే కాకుండా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే.. చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు అనుభవించినట్లు స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పేలుడు ధాటికి శిథిలాలు, శరీర భాగాలు వందల మీటర్ల దూరం వరకు ఎగిరి పడ్డాయి.నౌగామ్ ఘటన ప్రమాదమే అని అధికారులు భావిస్తుండగా.. పీపుల్స్–యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. ఈ పీఏఎఫ్ఎఫ్ సంస్థ.. పాకిస్థాన్ ఆధారిత ఉగ్ర సంస్థ జైష్–ఎ–మహ్మద్‌కు అనుబంధంగా పని చేస్తుందని భద్రతా సంస్థలు గుర్తించాయి. అయితే డీజీపీ నలిన్ ప్రభావత్ ఈ ఉగ్ర సంస్థ చేసిన ప్రకటనను ఖండించారు. వారు కేవలం గందరగోళం సృష్టించడానికి, భయాందోళనలు రేకెత్తించడానికి మాత్రమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తమ దర్యాప్తులో స్పష్టంగా ఇది సాంకేతిక కారణాల వల్ల జరిగిన ప్రమాదంగా తేలిందని ఆయన బలంగా చెప్పారు. ప్రస్తుతం గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఉగ్ర కుట్ర కోణంలోనూ దర్యాప్తు చేసినప్పటికీ.. ఈ పేలుడు ప్రమాద వశాత్తే జరిగినట్లు తేలిందని వెల్లడించారు. పేలుడుపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ శనివారం స్పందించింది. ఈ పేలుడు ధాటికి 9మంది మరణించగా, 32మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. ఈ ఘటనలో ఉగ్రకోణం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎంహెచ్ఏ వివరణ ఇచ్చింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిపై ఊహాగానాలు అనవసరమని కేంద్ర హోం మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే స్పష్టం చేశారు.హరియాణాలోని టెర్రర్? మాడ్యూల్?పై దర్యాప్తు చేస్తున్న సమయంలో భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు, రసాయనాల నిల్వలను స్వాధీనం చేసుకున్నాం. వాటిని శ్రీనగర్? శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్? స్టేషన్ ప్రాంగణంలోని బహిరంగ ప్రదేశంలో భద్రంగా ఉంచాం. తరువాత వాటిని ప్రామాణిక, నిర్దేశిత విధానంలో ఫోరెన్సిక్, రసాయన పరీక్షకు పంపాం. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు ఉండడం వల్ల గత రెండు రోజులుగా ఈ ప్రక్రియ నిరంతరంగా జరుగుతూనే ఉంది. అయితే ఆ పేలుడు పదార్థాలు చాలా సున్నితమైనవి కావడం వల్ల, నిపుణుల పర్యవేక్షణలో వాటిని జాగ్రత్తగా నిర్వహిస్తున్నాం. అయితే నవంబర్? 14 రాత్రి 11.20 గంటల సమయంలో ప్రమాదవశాత్తు భారీ పేలుడు సంభవించింది. ఈ దురదృష్టకరమైన ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోగా, 27 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ తీవ్రంగా దెబ్బతింది. చుట్టుపక్కల ఉన్న కొన్ని భవనాలు కూడా దెబ్బతిన్నాయి. పేలుడుకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. దీనిపై ఊహాగానాలు అనవసరమని అన్నారు. ఇంతకు ముందు జమ్మూకశ్మీర్? పోలీస్ చీఫ్? నళిన్ ప్రభాత్? మాట్లాడుతూ, నౌగామ్ పోలీస్ స్టేషన్?లో జరిగిన పేలుడు ప్రమాదవశాత్తు జరిగిందని, ఎలాంటి ఉగ్రదాడి జరగలేదని పేర్కొనడం గమనార్హం.ఇటీవలే దిల్లీలో ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రధాన కారణం వైట్?కాలర్ టెర్రరిస్ట్ డాక్టర్ ఉమర్ మహ్మద్. వాస్తవానికి ఈ పేలుడుకు ముందే జమ్మూకశ్మీర్? పోలీసులు భారీ ఉగ్ర కుట్రను ఛేదించారు. హరియాణాలోని ఫరీదాబాద్? నుంచి అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్?తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. హరియాణాలోని ఫరీదాబాద్?లో డా.ముజమ్మిల్, డా.అదీల్?ను అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారికి కారు ఇచ్చిన పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ మహ్మద్ భయపడ్డాడు. దీనితో అతడు ఎర్రకోట సమీపంలో కారుతో వచ్చి భారీ పేలుడు జరిపినట్లు పోలీసు వర్గాలు గుర్తించాయి. డీఎన్?ఏ టెస్ట్?లో ఉమర్? ఆ పేలుడులో మరణించినట్లు నిర్ధరణ కూడా అయ్యింది. ఈ కేసుపై ఇంకా దర్యాప్తు కొనసాగుతున్న వేళ, జమ్మూకశ్మీర్?లో ఈ పేలుడు జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.

# ఎమ్మెల్యేలను గాడిలో పెట్టాల్సిన బాధ్యత మంత్రులదే

అమరావతి,

టీడీపీలో నెలకొన్న వివాదాలకు అంతుదరి లేకుండా పోయిందన్నది వాస్తవం. ఎమ్మెల్యేలను కట్టడి చేసే బాధ్యతను మంత్రులకు, ఇంచార్జ్ మంత్రులకు చంద్రబాబు అప్పగించారు. అయితే.. ఇది సాధ్యమేనా? అనే ప్రశ్నలు తెరమీదికి వచ్చాయి. వాస్తవానికి ఇంచార్జ్ మంత్రుల మాటను కూడా ఎమ్మెల్యేలు పెద్దగా లక్ష్యం చేయడం లేదన్నది పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ. ఇంచార్జ్ మంత్రులు వస్తున్నారంటేనే ఎమ్మెల్యేలు వారికి అందుబాటులో ఉండడం లేదు. ఒకవేళ నియోజకవర్గంలోనే ఉన్నా.. ఆరోగ్య కారణాలు చూపించి సమావేశానికి డుమ్మా కొడుతున్నారు. ఇలా.. ఇంచార్జ్ మంత్రుల మాట కూడా.. నాయకులు వినిపించుకోవడం లేదు. ఈ విషయాన్ని సదరు మంత్రులు ఇటీవల మంత్రి నారా లోకేష్ దృష్టికితీసుకువెళ్లారు. "మేం ప్రయత్నం చేస్తున్నాం. కానీ, వారు మాట వినడం లేదు." అని తేల్చి చెప్పారు. దీనికి నారా లోకేష్ తనదైన శైలిలో మంత్రం వేశారు. ఎమ్మెల్యేలను గాడిలో పెట్టాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆయన కూడా తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఎవరైతే.. ఎమ్మెల్యేలు మాట వినడం లేదో వారి వివరాలను రహస్యంగా తన డ్యాష్ బోర్డుకు ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# చెలరేగిపోతున్న లక్ష్యసేన్

## సింగపూర్ షట్లర్ జియా హెంగ్ జాసన్‌ను చిత్తు

టోక్యో,

ఈ సీజన్‌లో చెలరేగిపోతున్న లక్ష్యసేన్ జపాన్‌లో తనఫామ్ చూపిస్తున్నాడు. కుమమొటో మాస్టర్స్ లో క్వార్టర్ ్గ ÷నైల్‌కు దూసుకెళ్లాడు. గురువారం జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో అతడు సింగపూర్ షట్లర్ జియా హెంగ్ జాసన్‌ను చిత్తు చేశాడు. మరో భారత ఆటగాడు హెచ్ఎస్ ప్రణయ్ కథ రెండో రౌండ్‌లోనే ముగిసింది. వరుస సెట్లలో విఫలమైన అతడు చేతిలో కంగుతిన్నాడు. క్వార్టర్స్‌లో అడుగుపెట్టడం ద్వారా పురుషుల సింగిల్స్‌లో భారత పతకం ఆశలను లక్ష్యసేన్ సజీవంగా ఉంచాడు. ఏడోసీడ్ అయిన లక్ష్యసేన్ కుమమొటో మాస్టర్స్‌లో తన తడాఖా చూపించాడు. తొలి రౌండ్ నుంచి దుమ్మురేపుతున్న భారత షట్లర్ ప్రీ క్వార్టర్స్‌లో జియా హెంగ్ జాసన్( సింగపూర్)ను మట్టికరిపించాడు. 39 నిమిషాల పాటు సాగిన పోరులో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు సేన్. తొలి సెట్‌ను 21-13తో అలవోకగా గెలుచుకున్న అతడు.. రెండో సెట్‌ను సైతం 21-11తో సొంతం చేసుకున్నాడు. సెమీస్ బెర్తు కోసం 2021 వరల్డ్ ఛాంపియన్ లేహ్ కీన్ యెవ్‌తో లక్ష్యసేన్ తలపడనున్నాడు.

# నేటినుంచి సౌతాఫ్రికాతో తొలిటెస్ట్

## జట్టులోకి తిరిగి వచ్చిన పంత్

న్యూఢిల్లీ,

దాదాపు నాలుగు నెలల విరామం అనంతరం టీమ్‌ఇండియా వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేస్తున్నాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో పంత్ కాలికి గాయమైన విషయం తెలిసిందే. ఎముక విరగడంతో అతడు క్రికెట్‌కు దూరమయ్యాడు. ఇటీవలే పంత్ బెంగళూరు వేదికగా సౌతాఫ్రికా ఏ జట్టుతో భారత్ ఏ జట్టు తలపడిన మ్యాచ్ ద్వారా తిరిగి మైదానంలోకి అడుగుపెట్టాడు. అలాగే శుక్రవారం నుంచి దక్షిణాఫ్రికాతో జరగనున్న మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆడనున్నాడు. ఈ నేపథ్యంలో గాయం తర్వాత తిరిగి మైదానంలోకి రావడం అనుకున్నంత తేలిక కాదని రిషబ్ పంత్ అన్నాడు. ఆ వీడియోను బీసీసీఐ పోస్ట్ చేసింది. 'గాయం తర్వాత పునరాగమనం చేయడం అంత తేలిక కాదు. కానీ దేవుడు చాలా దయగలవాడు. ఆయన చాలాసార్లు నన్ను ఆశీర్వదించాడు. అలాగే ఈసారి కూడా దేవుడు నన్ను కరుణించాడు. తిరిగి రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. గాయం నుంచి కోలుకొనే సమయంలో నా తల్లిదండ్రులు, కుటుంబం, అందరూ నాకు మద్దతుగా నిలిచారు' అని పంత్ అన్నాడు. 'నేను నా నియంత్రణలో ఉన్న విషయాల మీదే దృష్టిపెట్టగలను. అదృష్టం అనేది మన చేతుల్లో ఉండదు. కాబట్టి నేను దాని గురించి ఆలోచించకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాను. మనకు నచ్చే పనులనే చేస్తూ ఉండాలి. ఏ పని చేసినా ఆస్వాదిస్తూ చేయాలి. దానికోసం 100 శాతం ఎఫర్ట్స్ పెట్టాలి' అని రిషభ్ పంత్ పేర్కొన్నాడు.

# రిటైన్, రిలీజ్ లిస్ట్‌లపై ఫోకస్ పెట్టిన సన్‌రైజర్స్

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తీవ్రంగా నిరాశపర్చింది. వై నాట్ 300 అంటూ భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే ఇంటి దారిపట్టింది. తమకే సాధ్యమైన విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ సీజన్‌ను ప్రారంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. అనూహ్యంగా వరుస పరాజయాలతో చతికిలపడింది. చివర్లో పుంజుకొని హ్యాట్రిక్ విజయం సాధించినా టోర్నీలో ముందుడుగు వేయలేకపోయింది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 6 గెలవడంతో పాటు ఓ మ్యాచ్ రద్దవ్వడంతో 13 పాయింట్స్ సొంతం చేసుకొని 6వ స్థానంతో సరిపెట్టుకుంది. మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, ట్రావిస్ హెడ్, ప్యాట్ కమిన్స్, జీషన్ అన్సారీలు తీవ్రంగా నిరాశపర్చారు. ముఖ్యంగా మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి, జీషన్ అన్సారీల వైఫల్యం సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. డిసెంబర్ చివరి వారంలో ఐపీఎల్ 2026 సీజన్‌కు సంబంధించిన మినీ వేలం జరగనుంది. నవంబర్ 15లోపు రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాలను ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఫ్రాంచైజీలు తమ రిటైన్, రిలీజ్ లిస్ట్‌లపై ఫోకస్ పెట్టాయి. జట్టుకు భారంగా మారిన ఆటగాళ్లను వదులుకునేందుకు సిద్ధమయ్యాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా తమకు భారంగా మారిన ఆటగాళ్లను వదిలేసే ఆటగాళ్లను వదిలేయనుంది. ముఖ్యంగా టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీతో పాటు అభినవ్ మనోహర్, జీషన్ అన్సారీ, రాహుల్ చాహర్, ఆడమ్ జంపాలను సన్‌రైజర్స్ వదులుకునే ఛాన్స్ ఉంది. ఈ ఐదుగురు ఆటగాళ్లు జట్టుకు భారంగా మారారు. రూ. 10 కోట్లు పెట్టిన కొన్న మహమ్మద్ షమీ కనీసం 10 వికెట్లు కూడా తీయలేదు. 9 మ్యాచ్‌లు ఆడి 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. రూ. 3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన రాహుల్ చాహర్, రూ. 2.40 కోట్లకు తీసుకున్న ఆడమ్ జంపాలు కూడా జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. ఆడమ్ జంపా ఆరంభంలోనే గాయంతో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. రెండు మ్యాచ్‌లు ఆడి రెండే వికెట్లు తీసాడు. పేలవ ఫామ్‌తో రాహుల్ చాహర్‌కు తుది జట్టులో ఎక్కువ అవకాశాలు రాలేదు. ఒకే ఒక్క మ్యాచ్ ఆడి ఒకే ఓవర్ బౌలింగ్ చేశాడు. జీషన్ అన్సారీ తన తొలి మ్యాచ్‌లోనే మూడు వికెట్లు తీసి సంచలన ప్రదర్శన కనబర్చినా.. ఆ తర్వాత ఆ జోరు కొనసాగించలేకపోయాడు. రూ.3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన అభినవ్ మనోహర్ కూడా తీవ్రంగా నిరాశర్చాడు. 8 మ్యాచ్‌ల్లో 12.20 స్ట్రైక్‌రేట్‌తో 61 పరుగులు చేశాడు



సన్‌రైజర్స్ హైదరాబాద్ వదిలేసే ఆటగాళ్ల జాబితా:
మహమ్మద్ షమీ(రూ.10 కోట్లు), రాహుల్ చాహర్(రూ.3.20 కోట్లు), ఆడమ్ జంపా(రూ.2.4 కోట్లు), జీషన్ అన్సారీ(రూ.40 లక్షలు), అభినవ్ మనోహర్(రూ.3.20 కోట్లు)
సన్‌రైజర్స్ రిటైన్ చేసుకునే జాబితా ఇదే:
హెన్రీచ్ క్లాసెన్(రూ. 23 కోట్లు), ప్యాట్ కమిన్స్(రూ. 18 కోట్లు), ట్రావిస్ హెడ్(రూ. 14 కోట్లు), అభిషేక్ శర్మ(రూ.14 కోట్లు), నితీష్ కుమార్ రెడ్డి(రూ.6 కోట్లు), హర్షల్ పటేల్ (రూ. 8 కోట్లు), ఇషాన్ కిషన్ (రూ. 11.25 కోట్లు), సిమర్‌జీత్ సింగ్ (రూ. 1.50 కోట్లు), అథర్వ టైడ్ (రూ.30 లక్షలు), జయదేవ్ ఉనాద్కత్(రూ.1 కోటి), కమిందు మెండీస్(రూ.75 లక్షలు), అనికేత్ వర్మ(రూ.30 లక్షలు), బ్రైడన్ కార్స్(రూ. కోటి), అనికేత్ వర్మ(రూ. 30 లక్షలు), ఇషాన్ మలింగా(రూ. 1.20 కోట్లు), సచిన్ బేబీ (రూ. 30 లక్షలు)

# బీసీసీఐపై అభిమానులు తీవ్ర ఆగ్రహం

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ.. తొలి ప్రపంచకప్‌ను ముద్దాడింది. 2005, 2017లో తృటిలో చేజారిన కప్‌ను ఈ సారి ఏ తప్పిదం చేయకుండా ఒడిసి పట్టుకుంది. ఫైనల్ ఒత్తిడిని చిరునవ్వుతో ఛేదిస్తూ తొలిసారి ఫైనల్ చేరిన సౌతాఫ్రికాను మట్టికరిపించింది. 1983 ప్రపంచకప్ విజయం భారత్‌లో క్రికెట్ క్రేజ్‌ను పెంచితే.. అమ్మాయిల తాజా విజయం మగువల క్రికెట్‌కు ఆదరణ పెంచనుంది. చిరస్మరణీయ విజయం సాధించిన భారత మహిళల జట్టు విజయోత్సవ ర్యాలీ ఉంటుందని భావించిన అభిమానులకు నిరాశే ఎదురైంది. ఇప్పటి వరకు బీసీసీఐ ఎలాంటి విజయోత్సవ వేడుకలు నిర్వహించలేదు. ఆటగాళ్లంతా తమ స్వస్థలాలకు కూడా వెళ్లిపోయారు. ధోనీ, రోహిత్ ప్రపంచకప్ గెలిచినప్పుడు నిర్వహించిన ఓపెన్ బస్ పరేడ్ తరహాలో అమ్మాయిల విజయాన్ని కూడా బీసీసీఐ సెలెబ్రేట్ చేస్తుందని అంతా భావించారు. కానీ బీసీసీఐ అలాంటి ఏర్పాట్లు ఏం చేయలేదు. దాంతో అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమ్మాయిలకు ఒక న్యాయమా? పురుష క్రికెటర్ల ఒక న్యాయమా? అని మండిపడుతున్నారు. దుబాయ్ వేదికగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) సమావేశం జరగనున్న నేపథ్యంలో బీసీసీఐ.. ప్రపంచకప్ విజయోత్సవ వేడుకలను నిర్వహించడంలేదని తెలుస్తోంది. ప్రస్తుతానికి ఎలాంటి విజయోత్స




వేడుకలు ప్లాన్ చేయలేదని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన సైకియా.. ట్రోఫీ ప్రదానోత్సవ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఐసీసీ సమావేశం నేపథ్యంలో ఆయన సోమవారమే దుబాయ్‌కి వెళ్లారు. ఆయనతో పాటు బీసీసీఐ కీలక అధికారులు కూడా ఐసీసీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఐసీసీ సమావేశంలో బీసీసీఐ.. ఆసియా కప్ ఉదంతాన్ని ప్రస్తావించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఏసీసీ ప్రెసిడెంట్‌గా మోహ్‌సిన్ నఖ్వీ ప్రవర్తించిన తీరుపై తమ గళాన్ని విప్పనుంది. ఇప్పటి వరకు ఆసియా కప్ ట్రోఫీ అందించకపోవడంపై తమ అసంతృప్తి వ్యక్తం చేయనుంది. ఆసియా కప్ ట్రోఫీని నఖ్వీ చేతుల మీదుగా భారత్ స్వీకరించని సంగతి తెలిసిందే. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఐసీసీని ఇప్పటికే బీసీసీఐ పలుమార్లు కోరింది. ఈ కీలమైన మీటింగ్ కోసమే బీసీసీఐ.. మహిళల విజయోత్స వేడుకలు నిర్వహించలేదని అర్థమవుతుంది. అంతేకాకుండా ఐపీఎల్ 2025 సీజన్ విజేతగా నిలిచిన ఆర్‌సీబీ విజయోత్సవ వేడుకలు విషాదంగా మారడంతో సెలెబ్రేషన్స్ పట్ల బీసీసీఐ సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. చిన్నస్వామి స్టేడియం ముంగిట జరిగిన తొక్కిసలాటలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మరో 50 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన నేపథ్యంలో విజయోత్సవ వేడుకల విషయంలో బీసీసీఐ కఠినమైన మార్గదర్శకాలను విడుదల చేసింది. అభిమానుల భద్రతను ప్రాధాన్యంగా తీసుకొని వేడుకలను నిర్వహించాలని ఆదేశించింది. విజయోత్స వేడుకలు లేకపోయినా.. దేశ ప్రధాని నరేంద్ర మోదీని భారత మహిళల జట్టు కలిసే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. ఇప్పటికే ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి బీసీసీఐకి అధికారిక ఆహ్వానం అందినట్లు తెలుస్తోంది.

# రవీంద్ర జడేజా అరుదైన ఘనత..

భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో ఓ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. 4000 పరుగులు, 300 వికెట్లు సాధించిన దిగ్గజాల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికాతో ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆటలో ఈ ఘనతను సాధించాడు. తన ఇన్నింగ్స్‌లో 10వ పరుగు పూర్తి చేసిన జడేజా, టెస్టుల్లో 4000 పరుగుల మార్కును దాటాడు. దీంతో టెస్ట్ క్రికెట్ చరిత్రలో 4000 పరుగులు, 300కు పైగా వికెట్లు తీసిన నాలుగో ఆటగాడిగా జడేజా నిలిచాడు. ఇంతకు ముందు ఈ జాబితాలో దిగ్గజాలు ఇయాన్ బోథమ్, కపిల్ దేవ్, డానియల్ వెటోరి మాత్రమే ఉన్నారు. కేవలం 87 టెస్టుల్లోనే జడేజా ఈ ఘనత సాధించడం విశేషం. అత్యంత వేగంగా ఈ మైలురాయిని అందుకున్న ఆటగాళ్ల జాబితాలో ఇయాన్ బోథమ్ (72 టెస్టులు) తర్వాత రెండో స్థానంలో నిలిచాడు. జడేజా తన టెస్ట్ కెరీర్‌లో ఇప్పటివరకు 6 సెంచరీలు, 27 అర్ధ సెంచరీలతో పాటు 331 వికెట్లు పడగొట్టాడు. ఇదే మ్యాచ్‌లో మరో ఇద్దరు భారత ఆటగాళ్లు కూడా కీలక మైలురాళు అందుకున్నారు. కేఎల్ రాహుల్ టెస్టుల్లో 4000 పరుగుల మార్కును దాటి, ఈ ఘనత సాధించిన 18వ భారత బ్యాటర్‌గా నిలిచాడు. మరోవైపు వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఓ అద్భుతమైన రికార్డు సృష్టించాడు. టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు (91) బాదిన భారత ఆటగాడిగా వీరేంద్ర సెహ్వాగ్‌ను అధిగమించి అగ్రస్థానానికి చేరాడు.

# టెస్టుల్లో పంత్ సరికొత్త చరిత్ర..

టీమిండియా వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. భారత మాజీ డ్యాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉన్న అత్యధిక సిక్సర్ల రికార్డును పంత్ అధిగమించాడు. దక్షిణాఫ్రికాతో కోల్‌కతా వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో కేశవ్ మహారాజ్ బౌలింగ్‌లో లాంగ్-ఆన్ మీదుగా భారీ సిక్సర్ బాదిన పంత్, ఈ ఫార్మాట్‌లో 92వ సిక్సర్‌ను నమోదు చేశాడు. దీంతో 91 సిక్సర్లతో ఉన్న సెహ్వాగ్ రికార్డు బద్దలైంది. ఇదే మ్యాచ్‌లో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయంతో మైదానాన్ని వీడాడు. కేవలం మూడు బంతులు ఆడిన తర్వాత మెడ నొప్పితో ఇబ్బంది పడటంతో అతడు రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు.




# జడేజా స్పిన్ మాయాజాలం

## రెండో ఇన్నింగ్స్ లో కుప్పకూలిన దక్షిణాఫ్రికా

## భారత్‌పై 63 పరుగుల స్వల్ప ఆధిక్యం


## భారత్ 189 పరుగులకు ఆలౌట్

## రసవత్తరంగా సాగుతున్న తొలి టెస్టు

దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆటలో టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా తన స్పిన్‌తో అద్భుతం చేశాడు. పెవిలియన్ ఎండ్ నుంచి సుడులు తిరిగే బంతులు విసిరి సఫారీ బ్యాటింగ్ లైనప్‌ను అతలాకుతలం చేశాడు. జడేజా ధాటికి రెండో రోజు ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తమ రెండో ఇన్నింగ్స్‌లో 35 ఓవర్లలో 93 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. కేవలం 63 పరుగుల ఆధిక్యంలో ఉన్న దక్షిణాఫ్రికా ఓటమి అంచున నిలిచింది. ఈ మ్యాచ్ మూడో రోజే ముగిసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. శనివారం ఉదయం



తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ 189 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో భారత్‌కు 30 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. కేఎల్ రాహుల్ (39), వాషింగ్టన్ సుందర్ (29) రాణించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో సైమన్ హార్మర్ 4 వికెట్లు, మార్కో యన్సెన్ 3 వికెట్లతో ఆకట్టుకున్నారు. స్వల్ప ఆధిక్యం మాత్రమే కావడంతో మ్యాచ్ సమంగా ఉందని అంతా భావించారు. దీనికి తోడు మెడ నొప్పితో శుభ్‌మన్ గిల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగడం భారత్‌కు ఇబ్బందిగా మారింది. కానీ, భారత స్పిన్నర్లు రంగంలోకి దిగాక మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. ముఖ్యంగా రవీంద్ర జడేజా తన స్పిన్‌తో దక్షిణాఫ్రికా బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. ఈడెన్ గార్డెన్స్ పిచ్ రెండో రోజు స్పిన్నర్లకు స్వర్గధామంగా మారింది. పిచ్ పై పగుళ్ల కారణంగా బంతి అనూహ్యంగా బౌన్స్ అవుతూ, షార్ప్ గా టర్న్ అవ్వడంతో బ్యాటింగ్




చేయడం కష్టసాధ్యంగా మారింది. ఈ అవకాశాన్ని జడేజా అద్భుతంగా సద్వినియోగం చేసుకున్నాడు. ఐడెన్ మార్‌క్రమ్‌ను స్వీప్ షాట్ ఆడేలా ప్రేరేపించి, షార్ట్ లెగ్‌లో ధ్రువ్ జురెల్ చేతికి చిక్కేలా చేశాడు. ఆ తర్వాత కాసేపటికే వియాన్ ముల్డర్‌ను బోల్తా కొట్టించి స్టాండిన్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు క్యాచ్ ఇచ్చేలా చేశాడు. అదే ఓవర్‌లో టోనీ డి జోర్జిని కూడా పెవిలియన్‌కు పంపాడు. ట్రిస్టన్ స్టబ్స్‌ను ఒక అద్భుతమైన బంతితో క్లీన్ బౌల్డ్ చేసి సఫారీల పతనాన్ని శాసించాడు. ఒక ఎండ్‌లో కెప్టెన్ టెంబా బవుమా (29 నాటౌట్) నిలకడగా ఆడుతున్నా, మరో ఎండ్‌లో వికెట్లు టపటపా రాలిపోయాయి. కైల్ వెర్రెయిన్ భారీ షాట్‌కు ప్రయత్నించి అక్షర్ పటేల్ బౌలింగ్‌లో మిడిల్ స్టంప్‌ను పోగొట్టుకున్నాడు. ఆట ముగిసే కొద్ది నిమిషాల ముందు కుల్దీప్ యాదవ్ కూడా తన ఖాతాలో వికెట్ వేసుకున్నాడు. మార్కో యన్సెన్ కొట్టిన బంతిని స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ రెండు ప్రయత్నాల్లో పట్టుకుని దక్షిణాఫ్రికాను మరింత కష్టాల్లోకి నెట్టాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ పిచ్‌పై 125 పరుగుల లక్ష్యం కూడా ఛేదించడం కష్టమే. అయితే ఆ లక్ష్యాన్ని నిర్దేశించాలంటే సఫారీలు తమ ప్రస్తుత స్కోరును దాదాపు రెట్టింపు చేయాల్సి ఉంటుంది. చేతిలో కేవలం 3 వికెట్లు మాత్రమే ఉన్నందున అది దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది. దీంతో ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో భారత్ విజయం దాదాపు ఖాయమైనట్లే. మూడో రోజు తొలి సెషన్‌లోనే మ్యాచ్ ఫలితం తేలిపోయే అవకాశాలున్నాయి.



# నిధుల్లేక నీరసం

## ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టుల పనులు ఐదేళ్లలో కేటాయింపులు ఘనం..ఖర్చు స్వల్పమే

ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సాగునీటి ప్రాజెక్టులన్నిటినీ అటకెక్కించారు. రాష్టానికి జీవనాడి అయిన పోలవరం నుండి కరువు ప్రాంతాలకు జలకళను పంచే హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు నగరి స్రవంతి, రాయలసీమ ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్టు, పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఇలా ప్రతి ప్రాజెక్టు నిర్మాణం ఈ ఐదేళ్లకాలంలో నిధుల్లేక నీరసించిపోయాయి. బడ్జెట్ కేటాయింపుల్లో రూ.61,573 కోట్లు చూపినా.. రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు తెలుపుతున్నాయి. తాము అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ప్రాజెక్టును సత్వరం పూర్తి చేస్తామని మీటర్లు వరకూ వుండే పునరావాసానికి కూడా నిధులివ్వలేదు. 2019 నాటికి పూర్తి చేస్తామని టిడిపి ప్రభుత్వం చెబితే, 2021 నాటికి పూర్తి చేస్తామని వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు చేసినా.. 2026 నాటికి గానీ మొదటి దశ పనులు పూర్తికావని కేంద్ర ప్రభుత్వం ఏకంగా పార్లమెంటులో ప్రకటన చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పోలవరం ప్రాజెక్టును అటకెక్కించి నట్లే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన ప్రాజెక్టులన్నింటినీ నిలిపేసింది. అలాగే వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి రెండు టన్నెల్ నిర్మాణాలు పూర్తయినా పునరావాసానికి సంబంధించి భూసేకరణ కోసం రూ.1,100 కోట్లు చెల్లించక పోవడంతో నీరు ఎప్పుడు వస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజె క్టును అటకెక్కించేశారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి రెండో దశ విస్తరణ పనులను ప్రారంభించ కుండా కాంట్రాక్టరు మొండికేశారు. పనులు చేస్తే బిల్లులు రావనే కారణంతో చాలా పనులకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పనులు చేయని



: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రభుత్వం విస్మరించింది. తమ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పినప్పటికీ చేసింది లేదు. పునరావాసానికి నిధులివ్వని కేంద్రాన్ని నిలదీసింది లేదు. రెండు దశలుగా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి దశకు సంబంధించి 41.15

పరిస్థితి వుంది. కొత్త ప్రాజెక్టులను అటకెక్కిం చడమే కాదు.. వున్న ప్రాజెక్టుల నిర్వహణకు నిధులివ్వలేదు. అలాగే పులిచింతల ప్రాజెక్టు, పించా డ్యామ్, అన్నమయ్య, గుండ్లకమ్మ తదితర ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

### ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !

### నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన

### విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్టానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచీ వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

## కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్-3లోకి జిందాల్‌ను




తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.

## ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

## నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

# 'కొల్లేరు'పై కల్లబొల్లి మాటలు !

## ప్రజలను మోసగిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు

: కొల్లేరు ప్రజలను మరోసారి మోసగించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. ఓట్ల కోసం నిస్సిగ్గుగా మాయమాటలు చెబుతున్నాయి. కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని, అక్కడి ప్రజలను ఆదుకుంటామని చెప్పి మళ్లీ హామీలు గుప్పిస్తున్నాయి. కొల్లేరు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపకుండా వంచించడంలో ప్రధాన ముద్దాయి బిజెపినే. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీకి కాంటూరు కుదింపు ఏమంత కష్టం కాదు. మాతోనే కొల్లేరు సమస్య పరిష్కారమంటూ కైకలూరు బిజెపి అభ్యర్థి మళ్లీ చెప్తుండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొల్లేరు ప్రాంతం 77 వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. కొల్లేరులో బెడ్, బెల్ట్ గ్రామాలు 120కుపైగా ఉన్నాయి. ఈ గ్రామాల్లోని లక్షలాది మంది ప్రజలు కొల్లేరుపై ఆధారపడి జీవిస్తున్నారు. కొల్లేరులో సంప్రదాయ పద్ధతిలో రైతులు వరి సాగు చేసేవారు. జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో కొల్లేరు గ్రామాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి భూములను పంపిణీ చేశారు. భూములు చేపల చెరువులకు అనుకూలంగా ఉంటాయంటూ ప్రభుత్వమే బలవంతంగా చేపల చెరువులు తవ్వించింది. అయితే, 2005లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కొల్లేరులోని చేపల చెరువులన్నింటినీ బాంబులు పెట్టి ధ్వంసం చేశారు. కొల్లేరు భూములనే కాకుండా దాదాపు పది వేల ఎకరాల్లోని పట్టా భూముల్లోని చెరువులను ధ్వంసం చేయడంతో అప్పటి నుంచి కొల్లేరు ప్రజల బతుకులు దుర్భరంగా మారాయి. ఉపాధి లేక కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వలస వెళ్లి బతుకులు నెట్టుకొస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, బిజెపి కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. భీమవరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోడీ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని హామీ ఇచ్చారు. దీంతో, కైకలూరు ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌ను ప్రజలు గెలిపించారు. సర్వేల పేరుతో హడావుడి చేయడం తప్ప, కొల్లేరు ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోలేదు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలోని టిడిపి, బిజెపి ప్రభుత్వం అప్పట్లో చేతులు దులుపుకుంది. ధ్వంసం చేసిన పట్టా భూములను రైతులకు అప్పగించలేదు. అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నా బాధిత ప్రజలకు నేటికీ న్యాయం జరగలేదు.

### ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో వైసిపి వెన్నుపోటు !

2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే కొల్లేరు ప్రజలకు న్యాయం చేస్తామంటూ వైసిపి హామీ ఇచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చాక మూడో కాంటూరు కుదింపుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయింది. కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీనీ గాలికొదిలేసింది. మూడో కాంటూరుకు కుదింపును పక్కనపెట్టి ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కొల్లేరు ప్రజలకు వెన్నుపోటు పొడించేందుకు సిద్ధమైంది. కొల్లేరును పదో కాంటూరు వరకూ విస్తరించేందుకు ఏరియల్ సర్వే నిర్వహించడంతోపాటు మండల కేంద్రాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసింది. దాదాపు మరో 80కుపైగా గ్రామాలను ఎకోసెన్సిటివ్ జోన్‌లోకి చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించింది. ప్రజలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోలేదు.

### మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత మాటలు

ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. పొత్తులో భాగంగా కైకలూరులో బిజెపి పోటీ చేస్తోంది. 2014లో గెలుపొందిన కామినేని శ్రీనివాస్‌కే మరోసారి టికెట్ దక్కింది. అప్పుడు ఐదేళ్లపాటు కొల్లేరు ప్రజలను మోసగించిన బిజెపి అభ్యర్థి%ౌా% కొల్లేరు సమస్య మాతోనే పరిష్కారమంటూ ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. వైసిపి, టిడిపి కూడా కొల్లేరు ప్రజలను మరోసారి మాటమాటలతో మభ్యపెట్టాలని చూస్తున్నాయి. ఈ పార్టీల తీరును నిశితంగా గమనిస్తున్న కొల్లేరు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని అంటున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక



## రజనీకాంత్ -కమల్ హాసన్ కాంబోలో క్రేజీ మూవీ..

ఇండియన్ సినిమా అభిమానులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న క్షణం వచ్చేసింది. దక్షిణ భారత సినీ పరిశ్రమను ఏలిన ఇద్దరు లెజెండ్స్ సూపర్ స్టార్ రజనీకాంత్ , లోకనాయకుడు కమల్ హాసన్ మళ్లీ ఒకే ప్రాజెక్ట్ కోసం చేతులు కలిపారు. అయితే ఫ్యాన్స్ ఊహించినట్లుగా ఇద్దరూ స్క్రీన్‌ను షేర్ చేసుకోవడమే కాదు, దానికి మించిన సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నారు. రజనీకాంత్ హీరోగా, కమల్ హాసన్ నిర్మాతగా తెరకెక్కనున్న ఈ చిత్రం ఇప్పటికే సెన్సేషన్‌గా మారింది. 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' బ్యానర్‌పై తెరకెక్కనున్న ఈ భారీ చిత్రాన్ని "తలైవర్ 173" అనే వర్కింగ్ టైటిల్‌తో అధికారికంగా ప్రకటించారు. ప్రత్యేక వీడియో ద్వారా వెల్లడించిన ఈ హిస్టారిక్ అనౌన్స్‌మెంట్ సోషల్ మీడియాలో రికార్డులు బద్దలుకొడుతోంది.

## ఒక రోజులో ఆరుగురి మధ్య జరిగే కథ

టినూ ఆనంద్, ఉపేంద్ర లిమయే, జార్జ్ మరియన్, రాజా రవీంద్ర, అక్షయ్ లఘుసాని, విష్ణు ఓయ్, కార్తికేయ దేవ్, కశ్యప్, విస్మయ, మాల్వి మల్హోత్రా, సమృద్ధి అర్యల్ ప్రధాన పాత్రధారులుగా రూపొందుతోన్న క్రైమ్ కామెడీ థ్రిల్లర్ 'బా బా బ్లాక్ షీప్'. గుణి మాచికంటి దర్శకుడు. వేణు దోనేపూడి నిర్మాత. అక్టోబర్‌లో ఈ సినిమా షూటింగ్ మొదలైంది. మేఘాలయలో పూర్తిగా చిత్రీకరణ జరుపుకుంటున్న తొలి సినిమా ఇదని, ఆరుగురి మధ్య ఒక రోజులో జరిగే కథగా ఈ సినిమా రూపొందుతున్నదని, ఇది అందమైన ప్రకృతి నేపథ్యంలో సాగే కథ అని, ఎల్లప్పుడూ వర్షం కురుస్తూ ఉండే చిరపుంజీలో షూటింగ్ చేయడం చాలా కష్టంతో కూడుకున్న విషయమే అయినా, ఇష్టంతో సమస్యలన్నింటినీ అధిగమిస్తూ చిత్రీకరణ జరుపుతున్నామని, రికార్డు టైమ్‌లో సినిమాను పూర్తి చేసి త్వరలోనే ప్రేక్షకులకు అందిస్తామని నిర్మాత వేణు దోనేపూడి తెలిపారు.





## జిగ్రీస్ అనుభవాలు

కృష్ణ బురుగుల, ధీరజ్ ఆత్రేయ, మణి వక్కా, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో నటించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జిగ్రీస్'. హరీశ్‌రెడ్డి ఉప్పుల దర్శకుడు. కృష్ణ వోడపల్లి నిర్మాత. ఈ నెల 14న సినిమా విడుదలకానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా ఆడియన్స్‌కి అద్భుతమైన అనుభూతినిస్తుందని, ఆద్యంతం నవ్వుకునేలా సినిమా ఉంటుందని, సకుటుంబంగా చూడాల్సిన సినిమా ఇదని దర్శకుడు హరీష్‌రెడ్డి ఉప్పుల చెప్పారు. ఇందులోని ప్రతి సన్నివేశాన్నీ ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారని, అద్భుతమైన లొకేషన్స్‌లో సినిమాను షూట్ చేశామని హీరోలు కృష్ణ బురుగుల, ధీరజ్ ఆత్రేయ, మణి వక్కా తెలిపారు. ఎంత నవ్విస్తుందో అంత ఉద్వేగానికి లోను చేసే సినిమా ఇదని నిర్మాత కృష్ణ వోడపల్లి అన్నారు. ఇంకా సహనిర్మాత చిట్టెం వినయ్ కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: ఈశ్వరాదిత్య, సంగీతం: కమ్రాన్.

## ఇరువురి భామల కౌగిలిలో..

ప్రఖ్యాత దర్శకుడు కె.రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో రూపొందనున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'ఇరువురి భామల కౌగిలిలో'. ఈ చిత్రం ప్రారంభోత్సవం ఆదివారం హైదరాబాద్‌లో సినీప్రముఖుల సమక్షంలో అట్టహాసంగా జరిగింది. త్రినాథ్‌వర్మ, వైష్ణవి కొల్లూరు, మలినా ప్రధాన పాత్రధారులుగా నటించనున్న ఈ చిత్రానికి అచ్యుత్ చౌదరి దర్శకుడు. శ్రీనివాసగౌడ్ నిర్మాత. ముహూర్తపు సన్నివేశానికి నిహారిక కొణిదెల క్లాప్ ఇవ్వగా, ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ కెమెరా స్విచాన్ చేశారు. మరో ప్రముఖ దర్శకుడు ఎ.కోదండరామిరెడ్డి, కెమెరామెన్ ఎస్.గోపాల్‌రెడ్డి కలిసి ఫస్ట్‌షాట్‌కి గౌరవ దర్శకత్వం వహించారు. నటీనటులు, దర్శక, నిర్మాతలకు కె.రాఘవేంద్రరావు స్క్రిప్ట్‌ని అందించారు. ఇంకా దర్శకులు యదువంశీ, మల్లిక్‌రామ్, వర ముళ్లపూడి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## దంచికొట్టు మేళం.. అదరగొట్టు తాళం..

ప్రియదర్శి నటించిన రొమాంటిక్ కామెడీ డ్రామా 'ప్రేమంటే'. ' ఉపశీర్షిక. ఆనంది కథానాయిక. సుమ కనకాల కీలక పాత్ర పోషించారు. నవనీత్ శ్రీరామ్ దర్శకుడు. పుస్కూర్ రామ్‌మోహన్‌రావు, జాన్వీ నారంగ్ నిర్మాతలు. రానా దగ్గుబాటి సమర్పకుడు. ఈ నెల 21న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ఆదివారం సినిమాలోని రెండోపాటను మేకర్స్ విడుదల చేశారు. 'పెళ్లి షురు..' అంటూ సాగే ఈ పాటను అగ్ర కథానాయిక శ్రీలీల ఆవిష్కరించి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు.







## మనవడొస్తున్నాడు..

సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, దివంగత ఘట్టమనేని రమేశ్‌బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా తెరంగేట్రం చేయబోతున్నారు. ఆర్‌ఎక్స్ 100, మంగళవారం చిత్రాలతో విజయాలను అందుకున్న అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకుడు. పి.కిరణ్ నిర్మాత. ప్రతిష్టాత్మక వైజయంతీ మూవీస్ అధినేత సి.అశ్వనీదత్ సమర్పకుడు. సూపర్‌స్టార్ కృష్ణతో 'అగ్నిపర్వతం' వంటి బ్లాక్‌బస్టర్‌ని నిర్మించిన అశ్వనీదత్.. 'రాజకుమారుడు' సినిమాతో మహేశ్‌బాబును హీరోగా వెండితెరకు పరిచయం చేశారు. ఆయన సమర్పణలోనే జయకృష్ణ ఘట్టమనేని కూడా పరిచయం కానుండటం విశేషం. నటన, నాట్యం, సంభాషణాపటిమ, పోరాటాలు తదితర అంశాలపై శిక్షణ తీసుకొని, పక్కా తెలుగు హీరోగా అలరించేందుకు జయకృష్ణ సిద్ధమయ్యారని, ఏడు కొండల నేపథ్యంలో నిజాయితీ, రియలిజం, భావోద్వేగాల మేళవింపుగా సాగే ప్రేమకథ ఇదని మేకర్స్ తెలిపారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో మొదలుకానున్నది. టైటిల్‌తోపాటు మిగతా వివరాలు తెలియాల్సివుంది. చందమామ కథలు బ్యానర్‌పై ఈ సినిమా రూపొందనున్నది.



# జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్..

జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు....







మెదక్, నవంబర్ 16 (అక్షరకలం):-

ఆదివారం మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జిల్లా పోలీసు సిబ్బంది మరియు జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు జట్లూ ఉత్సాహంతో పాల్గొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాయి. మ్యాచ్ ప్రారంభానికి ముందుగా రెండు జట్లు గ్రౌండ్‌కు చేరుకున్నాయి. మొదట టాస్ గెలిచిన జర్నలిస్టుల జట్టు కెప్టెన్ నరేష్ బ్యాటింగ్ ఎంచుకుంన్నారు. ప్రతిభావంతమైన షాట్లతో జర్నలిస్టుల జట్టు 15.5 ఓవర్లలో 101 పరుగులు 10 వికెట్లు కోల్పోయారు. తదుపరి ఇన్నింగ్స్‌లో 102 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా పోలీస్ జట్టు క్రమబద్ధంగా రన్స్ సాధిస్తూ ముందుకు సాగింది. 2 వికెట్లు మాత్రమే కోల్పోయి, 11.4 ఓవర్లలో లక్ష్యాన్ని చెదించగలిగింది. చివరి పరుగును స్వయంగా జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ చేసి జట్టుకు విజయాన్ని అందించారు. మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన నరేష్ ఆర్ఎస్ఐ గారికి “మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్” బహుమతిని, రన్నరప్‌గా నిలిచిన జర్నలిస్టుల జట్టుకు, విన్నర్‌గా నిలిచిన పోలీస్ జట్టుకు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మరియు మెదక్ ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు . జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు, జట్టు భావన అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పోలీస్–మీడియా సంబంధాలు మరింత బలోపేతం కావడానికి ఇలాంటి స్నేహపూర్వక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో మెదక్ పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్నా క్రికెట్ గ్రౌండ్ ను అతి త్వరలో ఒక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ తో ప్రారంభింప చేస్తామన్నారు. జిల్లా యువత కు ఉచిత క్రికెట్ కోచింగ్ క్యాంపు లు నిర్వహించే విధంగా కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని స్నేహపూర్వహక మ్యాచ్ లు నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ , మెదక్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్ , తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్ , ఏఆర్ డియస్పి రంగా నాయక్ , సీఐ లు వెంకట రాజా గౌడ్ , రాజా శేఖర్ రెడ్డి , జర్జ్ , ఆర్ఐ లు శైలందర్ , రామకృష్ణ , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్ జర్నలిస్ట్ మిత్రులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో 6362 కేసుల పరిష్కారం

## సైబర్ క్రైమ్ కేసులలో రూ. 8,84,642 బాధితులకు అందజేత

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

అక్షరకలం నల్గొండ టౌన్



జాతీయ లోక్ దళతులో 6362 కేసుల పరిష్కారం అయినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు అయిన అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న ఐపీసీ కేసులు 548,డ్రంక్ అండ్ డ్రైవ్, ఎంవీ యాక్ట్ కేసులు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 2515.ఈ పెట్టి కేసులు 3254 లు పరిష్కారమైనట్లు పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ కేసులకు సంబంధించి 45 కేసులలో 8,84,642 రూపాయలు బాధితులకు అందజేసినట్లు తెలిపారు.లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి కేసులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి పోగొట్టుకున్న 45 కేసులలో 8,84,642 రూపాయలు బాధితులకు అందజేయడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులను, సిబ్బందిని, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తెలంగాణ జన సమితి

తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం





అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 16:

ప్రజాస్వామ్య పరిరక్షణ, పారదర్శక పాలన, ప్రజల కోసం నిజాయితీతో పనిచేసే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తెలంగాణ జన సమితి నిలుస్తుందని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. జిల్లా కేంద్రంలోని సుచిత్ర ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా ప్లీనరీ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం హాజరయ్యారు.కటరీ బి బాబన్న అధ్యక్షత వహించారు. ముందుగా అందెశ్రీకి నివాళులు అర్పిస్తూ, సమాజాన్ని అందెశ్రీ ప్రేమించిన తీరును స్మరించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ, రాజకీయాల్లో మార్పు కోసమే తెలంగాణ జన సమితి ఏర్పాటు చేయబడిందని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ సమానావకాశాలు లభించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం అందరం ఐక్యంగా పోరాడాలని, ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అనేక ప్రజాసమస్యల పరిష్కారం కోసం పార్టీ పోరాడి, వాటిని రాజకీయ ఎజెండాగా నిలబెట్టగలిగిన విషయాన్ని గుర్తుచేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన దాడులను కూడా ప్రస్తావిస్తూ, ఇప్పుడు రాష్ట్రంలో స్వేచ్ఛా వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఓట్లు, నోట్లు కేంద్రంగా కాదుప్రజల జీవితాలు, ప్రజల సమస్యలు కేంద్రంగా రాజకీయాలు జరగాలి అని ఆయన అన్నారు.ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఉద్యమ ధోరణిలో ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, పారదర్శక పాలన, ప్రజల కోసం నిజాయితీతో పనిచేసే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తెలంగాణ జన సమితి నిలుస్తుందన్నారు. అలాగే గ్రామస్థాయి కమిటీల బలోపేతం, ప్రజలతో నిత్య సంబంధాలు, సమస్యలపై అధ్యయనం, యువత, విద్యార్థుల్లో అవగాహన పెంపు వంటి రాబోయే కార్యకలాపాలను వివరించారు. ప్లీనరీలో జిల్లా నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ, సభ్యుల విస్తరణ, ప్రజా పోరాటాల కార్యక్రమాలపై విస్తృతంగా చర్చ జరిపారు. ప్రజల నమ్మకాన్ని పొందేలా కట్టుబడి పనిచేయాలని, సమావేశం తీర్మానించారు. నాయకులు ప్రజల మధ్యకు మరింత చేరి వారి అభ్యర్థనలు, సమస్యలను సేకరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించి జాతీయ స్థాయి సత్త చాటాలి

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 16:

యువత క్రీడల్లో రాణించి జాతీయ స్థాయి సత్త చాటాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ళ జోనల్ అధ్యక్షులు అమీరిశెట్టి రాజ్ కుమార్ తండ్రి స్మారకార్థం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గత 7 రోజులగా నిర్వహిస్తున్న అమీరిశెట్టి భూమయ్య ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి హాజరయ్యారు. జనసేన టీమ్, సాయి



కుమార్ టీమ్ మధ్య జరిగిన మ్యాచ్ లో జనసేన టీమ్ ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా రఘునాథ్ జనసేన టీమ్ కు విన్నర్ ట్రోఫీ, 30 వేల రూపాయలు క్యాష్ ప్రైజ్ అందజేశారు. రన్నర్ జట్టు సాయి కుమార్ టీమ్ కు రన్నర్ ట్రోఫీ 15 వేల రూపాయల క్యాష్ ప్రైజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్ కుమార్, అమిరిశెట్టి మల్లేష్, గాజుల ముఖేష్ గౌడ్, ఆవుల సాయి కుమార్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, జోగుల శ్రీదేవి, బెల్లంకొండ మురళి, కుర్రే చక్రవర్తి, గడ్డం స్వామి రెడ్డి, రాకేష్ రెన్వ పాల్గొన్నారు.



# కమ్మ కులం ఎక్కడ ఉన్నా అక్కడ అభివృద్ధి మంత్రి తుమ్మల..





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

కార్తీక మాస సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చేరుకూరి వారి మామిడితోటలో నిర్వహించిన వనసమారాధన కార్యక్రమం సందడిగా జరిగింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో కుటుంబాలు తరలివచ్చి పూజలు, వనభోజనాల్లో పాల్గొని కార్యక్రమానికి విశేష స్పందన చూపించారు. మామిడితోట మధ్య ప్రత్యేకంగా అలంకరించిన పూజా మండపం, దీపాలతో తీర్చిదిద్దిన దేవాలయ వాతావరణం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్మ కులం ఎక్కడ ఉన్నా అక్కడ అభివృద్ధి జరుగుతుందని, కృషి, నిబద్ధత, పట్టుదల వల్లే అన్ని రంగాల్లో కమ్మవారు గుర్తింపు పొందుతున్నారని అన్నారు. వ్యవసాయాన్ని పునాది చేసుకుని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలపరిచిన వర్గం కమ్మవారేనని గుర్తుచేశారు. గ్రామీణాభివృద్ధి, సాగు విస్తరణ, సామాజిక సేవల్లో కమ్మ సంఘాలు చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని తెలిపారు. ఎంఎల్సీ తాతా మధు మాట్లాడుతూ వ్యవసాయం నుంచి ఐటీ వరకు ప్రతి రంగంలో కమ్మవారి ముద్ర స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రపంచంలోని ఏ దేశానికెళ్లినా కమ్మవారు ఎదిగి తమ ప్రతిభను చాటుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. కష్టం అనేది కమ్మ కుల లక్షణమని, అదే ఈ వర్గాన్ని ముందుకు నడిపే శక్తి అని పేర్కొన్నారు. యువత చరిత్రను తెలుసుకుని సమాజాభివృద్ధిలో బాధ్యతగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమానికి మాజీ ఎంఎల్సీ పొట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, %స్త్రశీ% రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. వనసమారాధనలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన రుద్రాభిషేకం, దీపారాధన, వనపూజలు పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి. కుటుంబసభ్యులు కలిసి పూజలు చేయడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పిల్లల కోసం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల కోలాటాలు, హారతులు కార్యక్రమానికి మరింత అందాన్ని తెచ్చాయి. పాల్గొన్నవారందరికీ సంఘం తరఫున వనభోజనం అందించారు. వనసమారాధన కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, డా. పోతినేని భూమేశ్వర్‌రావు, కోలేటి నవీన్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ తదితర సంఘ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా విశ్వకర్మ ఉద్యోగుల వన సమారాధన

## సందడి చేసిన విశ్వకర్మ బంధువులు

## పారంపర్య వైద్యులు రామడుగు వీరభద్రాచారికి ఘన సన్మానం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

విశ్వకర్మ ఉద్యోగుల వన సమారాధన అట్టహాసంగా జరిగింది. ఖమ్మం లోని చెరుకూరి వారి తోట లో ఆదివారంవిశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈవేడుకలకు విశ్వకర్మ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి సందడి చేశారు. తొలుత విశ్వకర్మ భగవానుడి పూజ, మహాశివుడి అభిషేకం అనంతరం విశ్వకర్మ భగవానుడి జండా ఆవిష్కరణ చేశారు.వివిధ రంగాలలో సామాజిక సేవలను నిర్వహిస్తున్న విశ్వకర్మ ప్రముఖులను ఘనంగా సత్కరించారు. దీనిలో భాగంగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య వైద్యులువైద్య రామడుగు వీరభద్రాచారి దంపతులను ఘనంగా సన్మానించారు.గత 45 సంవత్సరాలుగా ఆయుర్వేద సిద్ధ హెూమియోపతి ప్రకృతి వైద్యులుగా పలు రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఎందరో రోగులకు వైద్య సేవలను అందిస్తున్నందుకుగాను, ఎందరో ఆత్మహత్య ప్రేరేపితులకు తన ఉచిత కౌన్సిలింగ్ ద్వారా జీవితం పట్ల ప్రతికూలమైన ఆలోచనల నుండి



బయటపడేసి, సానుకూలమైన ఆలోచనలను కలిగించి కొత్త జీవితంలోనికి అడుగిడేందుకు కృషి చేస్తున్నందుకు గాను రామభద్ర ఆయుర్వేద మూలికా యోగ పీఠం ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు ఆయుర్వేద ఇమ్యూనిటీ చుక్కల మందు “స్వర్ణ బిందుప్రాసన” చుక్కల మందును ఉచితంగా అందిస్తున్నందుకుగాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ బాధ్యులు విశ్వనాధుల పాపాచారి, కన్నోజు గురుబ్రహ్మం, పమ్మి వెంకటేశ్వరరావు,శ్రీ విశ్వ జ్యోతిర్లింగ పీఠం,ఖమ్మం పీఠాధిపతులు బ్రహ్మర్షి రామడుగు నరసింహాచార్య స్వామి, నాగలక్ష్మి , వజ్రాల కిరీటి చారి, రామడుగు ఆదిశేషు, సరికొండ మణిభూషణాచారి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ మహా సమ్మేళనం

**– భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య అందాలంటే శ్రీ సరస్వతి శిశు మందిర్ లాంటి విద్యాపీఠాలు ఎంతో అవసరం: దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి**



**మందమర్రి/ చెన్నూర్ నవంబర్16 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో 1972 నుండి 2012 వరకు సంబంధించిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రబంధకారిణిలచే 5 దశాబ్దాల ఆత్మీయ మహా సమ్మేళన మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉద్యోగ, వ్యాపార, ఉపాధి రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన బాల్య మిత్రులందరూ ఒకచోట చేరి పరస్పరం ఆలింగణం చేసుకుని, ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకుని, చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకుని, గతంలో ఎదుర్కొన్న జీవితానుభవాలను ఒకరికొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ హాజరు కాగా, కార్యక్రమ విశిష్ట అతిథులు వక్తలు దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి, తెలంగాణ ప్రాంత సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు, విభాగ్ అధ్యక్షులు డాక్టర్ కె విష్ణువర్ధన్ రావు లు మాట్లాడుతూ... హిందూ సంస్కృతి సంప్రదాయాలను, భక్తి, కథలు, ఆత్మీయత, మర్యాద, గౌరవం, మంచి ఆచారాలను పిల్లలకు నేర్పించడం ద్వారా సామాజిక బృందావలోకనాన్ని పెంపొందిస్తుందని, ఇది పిల్లలను మంచి వ్యక్తులుగా, సమాజానికి ఉపయోగకరులుగా తీర్చిదిద్దడంలో సహాయపడుతుందని అన్నారు. వింత పోకడలు పోతున్న ప్రస్తుత సమాజంలో భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య అందాలంటే శిశు మందిర్ లాంటి విద్యా పీఠం లు అవసరం అని అన్నారు. దేశభక్తులు, దైవ భక్తులు, సమాజానికి ఉపయోగ పడే వ్యక్తి నిర్మాణం జరగాలని, ఢిల్లీ బాంబులతో సావాసం చేస్తూ ఉగ్రవాద భావజాలంతో తీవ్రవాదులుగా తీర్చిదిద్దే చదువులు, అలాంటి వ్యక్తులు మనకు వద్దని, శాంతిమయ విద్యను, సంస్కృతి సాంప్రదాయాలను ప్రోత్సహించడం పాఠశాల విధానం అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలం అనంతరం బాల్య మిత్రులందరం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకోవడం జీవితంలో మరిచిపోలేనిదన్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన అప్పటి గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డిఎంఎస్) సుంకి రత్నాకర్, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, పూర్వ విద్యార్థి పరిషత్ సి. రాజిరెడ్డి, పూర్వ విద్యార్థి పరిషత్ గుండం అశోక్ కుమార్, విభాగ్ కార్యదర్శి దహేగాం గోవిందరావు, జిల్లా కార్యదర్శి సూరం లక్ష్మీనారాయణ, పాఠశాల అధ్యక్షులు బండారు సూరిబాబు, కార్యదర్శి దాసరి రాములు, మంచిర్యాల విభాగ్ అకాడమిక్ ఇంచార్జ్ పూదారి సత్యనారాయణ, అధ్యాపకులు, పాల్గొన్నారు.

# రన్ ఫర్ బిసి సోషల్ జస్టిస్ విజయవంతం

**మందమర్రి/ చెన్నూరు నవంబర్ 16 అక్షర కలం ప్రతినిధి:-**



మందమర్రి పట్టణం సింగరేణి హై స్కూల్ అంబేద్కర్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆదివారం రన్ ఫర్( పరుగు) ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం నుండి మార్కెట్ పురవీధుల గుండా మార్కెట్ చౌరస్తా వరకు కొనసాగిన ఈ రన్ (పరుగు) జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ కమిటీ పట్టణ అధ్యక్షుడు సకినాలు శంకర్ ఆధ్వర్యంలో బీసీ బాంధవులు ఈ రన్ లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో42% రిజర్వేషన్లు అమలు చేయాలని, జనాభా దామాషా ప్రకారం రావలసిన హక్కులకై న్యాయపోరాటం రాజకీయ పోరాటం చేయకుంటే రేపటి తరాలకు మనం అన్యాయం చేసిన వాళ్లకు అవుతామని, బీసీ ఉద్యమాన్ని అణగదొక్కలనీ మన స్వరాన్ని అణిచివేయడానికి పన్నుతున్న బీసీ వ్యతిరేకులు కుట్రలు, కుతంత్రాలు పన్నుతుంటే మౌనంగా ఉండకుండా ఎదిరించవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. బీసీ బిల్ పై పార్లమెంట్లో చర్చ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకోసం రాజ్యాంగ సవరణ చేసి 9వ, షెడ్యూల్లో చేర్చాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి పెంచడానికి, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు అష్టాంగ ఆందోళనలు కార్యక్రమాలలో భాగంగా (ఆదివారం) రోజున రాష్ట్ర రన్ ఫర్ బిసి జస్టిస్ ఉద్యమ బీసీ జేఏసీ పిలుపుమేరకు కార్యక్రమం చేపట్టామని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సోదరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేళ్ల వెంకటేష్, మందమర్రి పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు, ఉపాధ్యక్షులు దేవరపల్లి ప్రభాకర్, ఏదులపురం రాజు, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, మద్ది వేణుగోపాల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ లు జమాల్పూర్ నర్సోజి, మునిశెట్టి సత్యనారాయణ, పోలు సంపత్, మేద గోని శంకర్, పోలు కుమార్, రాజలింగు, చింతల రమేష్, సిహెచ్. మహేందర్, మేడి రాజు, సముద్రాల శ్రీనివాస్, ఒడ్నాల ప్రభాకర్, ప్రసాద్, మందమర్రి పట్టణ రజక సంఘం అధ్యక్షుడు రామ్ చందర్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

**42 శాతం రిజర్వేషన్ల చట్టం చేశాకే ఎన్నికలకు వెళ్ళాలి బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ**



**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. ఇప్పటికైనా 42 శాతం రిజర్వేషన్ ల చట్టం చేసినాక నే ఎన్నికలకు వెళ్ళాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే పార్లమెంట్లో బిల్లు పెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చినట్లయితే చట్టబద్రత ఉంటుందని తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, బీసీ జాక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు, నల్లగొండ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఎన్జీ కాలేజీ ఆవరణంలో ఆదివారం న్యాయ సాధన దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుగు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పూర్తి అధికారం ఇచ్చారు. 243బి 6 ఆర్టికల్ ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడానికి స్వయం ప్రతిపత్తి కల్పించింది. ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. ఇప్పటికైనా 42 శాతం రిజర్వేషన్ ల చట్టం చేస్తూ ఎన్నికలకు వెళ్ళాలని డిమాండ్ చేశారు. విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే పార్లమెంట్లో బిల్లు పెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి నట్లయితే చట్టబద్రత ఉంటుంది. దాని బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందే 42 శాతం చట్టబద్ధత కల్పించిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని కోరారు. బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ విజయ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, అఖిలభారత యాదవ సంఘం జిల్లా కార్యదర్శి సుంకరబోయిన శివకుమార్ యాదవ్, విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు, కుకుడాల ఏడుకొండలు, సట్టు యాదగిరి, వీరమల్లు నాగరాజు గౌడ్, డబ్బికారు రాజు, చల్మకా చారి, రజక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం శంకరయ్య, పగిళ్ల సైదులు, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు కర్నాటి ధనుంజయ, మేడబోయిన సాయి, వినోద్, మచ్చ నాగరాజు యాదవ్,కొగ్గరి శ్రీనివాస్, కర్నాటి మచ్చ గిరి, బీసీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు మిర్యాలగూడలో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**హాజరుకానున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

నేడు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డితో కలిసి మిర్యాలగూడ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం మంత్రులు ఉదయం 9:50 నుండి మధ్యాహ్నం 12:15 వరకు కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. 74 కోట్ల రూపాయల ఎండిఆర్ నిధులతో శెట్టిపాలెం నుండి అవంతిపురం వరకు చేపట్టిన రోడ్డును మంత్రులు ప్రారంభించనున్నారు.15 కోట్ల రూపాయల టిఎఫ్ యుఐడిసి నిధులతో చేపట్టిన రోడ్డును ప్రారంభించనున్నారు. 16 కోట్ల రూపాయల టిఎఫ్ యుఐడిసి నిధులతో చేపట్టిన సిసి రోడ్డు, మురికి కాలువలను ప్రారంభించనున్నారు.మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో41 కోట్ల రూపాయల బీటీ, సీసీ రోడ్డు పనులు,15 కోట్ల రూపాయల వ్యయంతో మిర్యాలగూడ నుండి తడకమళ్ళ వరకు ఉన్న డబుల్ రోడ్డు ను 6 లైన్లుగా మార్చే పనులలో, మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లైఓవర్ ఏరియా, మున్సిపాలిటీ ఏరియా, మున్సిపాలిటీ ఆఫీసు ఏరియా సుందరీకరణ పనులలో పాల్గొంటారు. అనంతరం నందిపాడు బైపాస్ వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పనులను తనిఖీ చేస్తారు. 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కేఎన్ఎమ్ డిగ్రీ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని, మెయిన్ బజార్లో చావడి సిల్వర్ ప్యాలెస్ షాప్ ను ప్రారంభించిన అనంతరం, అయ్యప్ప దేవాలయంలో స్వామీజీలతో కలిసి అన్నదానం కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమాల అనంతరం మంత్రులు మధ్యాహ్నం 12:30 గంటలకు మిర్యాలగూడ పట్టణం నుండి బయలుదేరి హైదరాబాద్ తిరిగి వెళ్తారని తెలిపారు.

# ఉపరాష్ట్రపతిని సన్మానించిన శాసనమండలి చైర్మన్

**అక్షరకలం నల్గొండ టౌన్**



భారతదేశ ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా రాజ్ భవన్ లో, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఏర్పాటు చేసిన తేనీటి విందు కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ల తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప రాష్ట్రపతి ని శాలువతో సన్మానించారు.

# వసతి గృహాల్లో వణుకుతున్న విద్యార్థులు

**దుప్పట్లు, స్వెటర్లు వెంటనే అందించాలి**

**ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

రోజురోజుకు పెరుగుతున్న చలి తీవ్రతకు నల్లగొండ జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, కస్తూరిబా పాఠశాలలు, గురుకులాల్లోని విద్యార్థులు వనికి పోతున్నారని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్, జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారికి రగ్గులు, దుప్పట్లు, స్వెటర్లను అందించాలని డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్ర రూపం దాల్చడంతో నల్గొండ జిల్లా వ్యాప్తంగా వున్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల విద్యార్థులు,కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల విద్యార్థినిలు సరైన సొంత భవనాలు లేక అనేకవస్థలు పడుతూ తీవ్రమైన చలికి వనికి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు దుప్పట్లను, రగ్గులు, ఉన్ని స్వెటర్లు అందించే విధంగా




చూడాలని కోరారు. లేదంటే జిల్లా కలెక్టర్ స్పెషల్ గ్రాంట్ తో నైనా వాటిని విద్యార్థులకు అందించాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థులు ఉదయం పూట చన్నీటి స్నానాలు చేసి జ్వరాల బారిన పడుతూ హాస్పిటల్ల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలలో విద్యార్థులకు వేడి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో నల్లగోండ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్, సహయ కార్యదర్శి కరెం రవి, చేగువేరా, హర్షవర్ధన్, నవీన్, జాన్సన్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ మహా సభను జయప్రదం చెయ్యండి

**చిట్యాల (నవంబర్ 16) అక్షర కలం,**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం పట్టణంలో జరుగు భారీ బహిరంగ సభకు జయప్రదం చేయాలని లోడింగ్ శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు ఆదివారం చిట్యాల మండల కేంద్రంలో ఎస్ .కే షరీఫ్ అధ్యక్షతన జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాట చేసే పార్టీ అని అన్నారు. ఖమ్మం బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బుడిగె సైదులు, మండల కార్యదర్శి ఎండి అక్బర్, సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులు గుండాల సత్తయ్య దేశవోని బాలరాజు కడగంచి రామలింగయ్య,బాల్ రెడ్డి బొలుగూరి లింగయ్య, దేవేందర్,అంజయ్య, పాల్గొన్నారు.



# దుబ్బ అశోక్ కుటుంబ సభ్యులకు పరామర్శ

**అక్షరకలం నల్గొండ టౌన్**

నల్గొండ పట్టణ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ కుటుంబ సభ్యులను తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనారోగ్యం కారణంగా ఇటీవల దుబ్బ అశోక్ సతీమణి దుబ్బ రూప మరణించడం చాలా బాధాకరం అని వారి ఆత్మకి శాంతి చేకూరాలని కోరుతూ నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మందడి మధుసుధన్ రెడ్డి, రేణుక ఎల్లమ్మ దేవాలయం మాజీ చైర్మన్ కంచరకుంట్ల గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అమ్మో “చలి”

## నల్గొండ జిల్లాలో తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

### రాబోయే రోజుల్లో సింగిల్ డిజిట్ కు పడిపోయే అవకాశం

### ప్రబలనున్న సీజనల్ వ్యాధులు

### జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్య నిపుణులు

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

శీతాకాలం వచ్చిందంటే చాలు ప్రతీ ఒక్కరిని చలి వణికిస్తుంది. ఓ వైపు చలి పంజా విసురుతుంటే మరో వైపు సీజనల్ వ్యాధులు ప్రబలుతుంటాయి. గత వారం రోజుల నుంచి ఉష్ణోగ్రతలు పడిపోతూ వాతావరణంలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. తెల్లవారు జామున పోగ మంచు కప్పేస్తుండగా, చీకటి పడితే చాలు తీవ్రత ఎక్కువ అవుతుంది. అయితే ఈసారి వాయుగుండాల ప్రభావంతో తెలంగాణలో ఎన్నడూ లేనంత ఎక్కువగా చలి తీవ్రత ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే చలి తీవ్రత ఎక్కువగా ఉండగారానున్న రోజులలో సాధారణం కంటే చలి ప్రభావం గణనీయంగా ఉండబోతోందని పేర్కొంటున్నారు. ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ కంటే తక్కువకు పడిపోయే అవకాశాలున్నట్లు వెల్లడిస్తున్నారు. చలి తీవ్రతతో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్త రక్షణ చర్యలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

జలుబు, దగ్గు....

చలికాలంలో ఎక్కువగా జలుబు, దగ్గు బాదపెడుతుంటాయి. శరీరానికి ఎలాంటి రక్షణ లేకుండా చలిలో బయట తిరగడం, చల్లటి నీటితో స్నానం చేయడం, కూల్డ్రింక్స్, చల్లటి నీరు తాగడం వల్ల దగ్గు, జలుబు సంక్రమిస్తాయి. దగ్గు పలు రకాలుగా ఉంటుంది. ఇందులో పోడి దగ్గు, కఫంతో కూడిన దగ్గు ఎక్కువగా వస్తుంది. చిన్న పిల్లలపై చలితీవ్రత ఎక్కువగా ఉంటుంది. పిల్లలకు జలుబు, దగ్గుతో నిమ్మోనియా వచ్చే అవకాశాలు ఉంటాయి. దీంతో పిల్లలకు శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది.

### ఆస్తమా వ్యాధిగ్రస్తులు అప్రస్తంగా ఉండాలి.....

ఆస్తమాతో భాదపడుతున్న వ్యాధిగ్రస్తులకు శీతాకాలం కష్టకాలమనే చెప్పాలి. చలితీవ్రత ఎక్కువైన కొద్ది ఎన్నో ఇబ్బందులతో సతమతమవుతారు. వాతావరణంతో



ఒక్కసారిగా వచ్చిన మార్పులతో చలి తీవ్రత పెరుగుతుంది. దీంతో ఈ వ్యాధి గ్రస్తులకు ముక్కు ద్వారా ఊపిరి తీసుకోవడం ఎంతో కష్టంగా మారుతుంది. ఎక్కువగా నోటి ద్వారా ఊపిరిని తీసుకుంటూ కష్టపడుతుంటారు. అలా చేయడం వల్ల ఊపిరితిత్తులకు పూర్తిస్థాయిలో గాలి అందంక పోవడంతో ఆయాసం ఎక్కువ అవుతుంది. ఈ వ్యాధి ఎక్కువగా అయితే నిమ్మోనియా వచ్చే అవకాశాలు ఉంటాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు....

1.. ఆస్తమా వ్యాధిగ్రస్తులు చలి కాలంలో ఎక్కువగా భయట తిరుగకూడదు.

2.. శరీరాన్ని పూర్తిగా కప్పేలా స్వెటర్లు. టోపీలు ధరించాలి. వైద్యుల సూచనల మేరకు మందులను వాడాలి.

3.. చలి నీటితో కాకుండా గోరువెచ్చటి నీటితో స్నానం చేయాలి. వేడి చేసి చల్లార్చి నీటిని తాగాలి.

4.. ఆస్తమాతో బాధపడుతున్న వారికి నేబులైజేషన్, ఆక్సిజన్లను పెట్టడం ద్వారా ఆయాసం నుండి కాస్త ఉపశమనం పొందుతారు.

5.. రాత్రి పడుకునే సమయంలో ఊపిరితిత్తులకు శ్వాస అందే విధంగా చూసుకోవాలి.

చలికాలం వ్యాధుల కాలం....

చలి కాలంలో ఎక్కువగా జలుబు, దగ్గు. నిమ్మోనియా, ఆస్తమా వంటి శ్వాసకోశ వ్యాధులు, చర్మ సంభందిత వ్యాదులతో పాటు డయోరియా, చికెన్ గున్య వంటి విషజ్వరాలు ప్రజలకు సంక్రమిస్తుంటాయి.

2... చలికాలం సంక్రమించే రోగాల పట్ల ప్రజలు తప్పనిసరిగా తగు జాగ్రత్తలను పాటించాలి.

3... తెల్లవారుజామునే వివిధ పనుల నిమిత్తం భయటకు వెళ్లి వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు, చిన్నపిల్లలు, వృద్ధులు చలితీవ్రతను తట్టుకునేందుకు అప్రమత్తంగా ఉండాలి.

4... దగ్గు, జలుబు, గొంతునొప్పి, కీళ్లనొప్పులు, జ్వరం వంటి సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఉన్నాయి.

5... వాతావరణంలో ఏర్పడిన మార్పుల వల్ల పీల్చే గాలిలో గాఢైన వాసనలు, పొగ, దుమ్ము, దూలితో పాటు పలు సూక్ష్మజీవులు శరీరంలోని ఊపిరితిత్తులకు చేరడం వలన శ్వాస సంబంధిత వ్యాధులు సంక్రమిస్తాయి.

6... చలితో చిన్నారులు, వృద్ధులు ఆనారోగ్యం బారిన పడే అవకాశాలున్నాయి. ముఖ్యంగా నిమ్మోనియా, వైరల్ ఇనెఫెక్షన్లు, డెంగ్యూ, చికెన్ గున్య వంటి విషజ్వరలు సోకే అవకాశాలు ఎక్కువ ఉంటాయి.

7... ఉష్ణోగ్రత తగ్గడంతో చల్లదనానికి దోమలు పెరగడం వల్ల రోగాలు వ్యాప్తి చెందుతాయి.

8.. చలి కాలంలో రోగనిరోదకశక్తి తక్కువగా ఉన్నవారు నిల్వ ఉన్న ఆహారపదార్థాలను తినడం వల్ల డయోరియా, ఆస్తమా, జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంటుంది.

రెండు రోజులుగా తగ్గు ముఖం...

గత 9వ తేదీన గరిష్ట ఉష్ణోగ్రత 30.0 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 20.0 గా నమోదయింది. 10 వ తేదీన 28.0 - 19.0, 11వ తేదీన 29.5 -19.4, 12న 29.0 -18.0, 13న 29.5 - 19.0, 14న 28.0 -17.0, 15న 27.5 -16.4, 16న గరిష్ట ఉష్ణోగ్రత 27.0, కనిష్ట ఉష్ణోగ్రత 16.2 గా నమోదయింది. గత రెండు రోజులుగా తగ్గుతున్న ఉష్ణోగ్రత.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### ఐదుగురి పై కేసు నమోదు

### రూ.23500 నగదు, 3సెల్ ఫోన్లు, బైక్ స్వాధీనం

### ..కారేపల్లి ఎస్ఐ గోపి

**అక్షర కలం/ కారేపల్లి:**



పేకాట ఆడుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు కారేపల్లి మండలంలోని సూర్యా తండా గ్రామ శివారులో పేకాట స్థావరంపై కారేపల్లి పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించడం జరిగిందని కారేపల్లి ఎస్సై గోపి తెలిపారు. పేకాట ఆడుతున్న వారి నుంచి రూ.23500 నగదు, మూడు సెల్ ఫోన్లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న వారిలో ఇద్దరు పరార్ కాగా ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. పేకాట ఆడుతున్న వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది ఓంకార్, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

# గొర్రెల, మేకల పెంపకం దారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ డిమాండ్

### జెండా ఆవిష్కరించి జిల్లా 8వ ప్రారంభించిన

### జిల్లా అధ్యక్షులు చింతలచెర్వు కోటేశ్వరరావు

### పోరాటాలే పరిష్కార మార్గం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గో





**ఖమ్మం అక్షర కలం**

జియంపియస్ ఖమ్మం జిల్లా 8వ మహాసభలు కొత్తగూడెం గ్రామం (14వ డివిజన్) లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభలను సంఘం జిల్లా అధ్యక్షులు చింతలచెర్వు కోటేశ్వరరావు జెండావిష్కరించి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో గొర్రెల, మేకల పెంపకం దారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రెండు లక్షలు నగదు బదిలీ చేయాలని, స్థానికంగా హాస్పిటల్ లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, 50 సంవత్సరాల దాటిన వారందరికీ ఐదు వేలు పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన గొర్ల కాపరులకు 25 లక్షలు ప్రమాద బీమా వర్తింపజేయాలని, గొర్రెలకు ప్రభుత్వమే సొసైటీల ఎన్నికలు వెంటనే పూర్తి చేసి జిల్లా బాడీ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూములను బీడు భూములకు కెటాయించాలని, 18 సంవత్సరాలు నిండిన వారికి సోసైటీ సభ్యత్వం కల్పించాలని తదితర డిమాండ్లపై ఉద్యమించనున్నట్లు వక్తలు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో జిల్లా గౌరవాధ్యక్షులు గా చింతలచెర్వు కోటేశ్వరరావు, అధ్యక్ష, కార్యదర్శులుగా యడ్ల తిరుపతిరావు, తుశాకుల లింగయ్య లతో పాటు 11మందిని కార్యదర్శి వర్గం గా 37మంది సభ్యులను ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభల్లో పాల్గొన్న వారు ఎరబోయిన గోవిందు మామిళ్ళ వెంకటేశ్వర్లు దొంతమైన నాగేశ్వరరావు మారుతికొండల్ రావు,

# భద్రాద్రి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన కెమెరా యోధుడు అస్తమయం

### భద్రాద్రి ఫోటో గ్రాఫి రంగానికితీరని లోటు

**అక్షర కలం/ భద్రాచలం**

ఫోటోగ్రఫీ రంగానికి శతాబ్దాల పాటు వన్నెతెచ్చిన సీనియర్ ఫోటోగ్రాఫర్ షరీఫ్ మరణం పట్టణంలో తీవ్ర విషాదాన్ని నింపింది అనారోగ్యంతో బాధపడుతన్న ఆయన హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతు తుది శ్వాస విడిచారు ఆయన ఆకస్మిక మృతి పట్లభద్రాచలం ఏజెన్సీకి ముఖ్యంగా ఫోటోగ్రఫీ రంగానికి తీరని లోటుగా మారింది

**అంతర్జాతీయ స్థాయిలో భద్రాచలంకీర్తి**

పలు శతాబ్దాలుగా ఫోటోగ్రాఫీలో తనదైన శైలిలో తనకంటూ ఒక ముద్ర ఏర్పరచుకున్నారు తన కెమెరా ను సామాజిక అస్త్రంగా వాడుకుంటూనే ప్రజా సమస్యలు కష్టాలలో ఉన్న కుటుంబలను వెలుగులోకి తెచ్చి ప్రజల యొక్క మన్నలను పొందారు ఆయన కెమెరాలలో బంధించిన గిరిజన సాంప్రదాయ ఛాయాచిత్రాలను అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లడంలో భద్రాచలం యొక్క పేరుని చిరస్థాయిగా నిలిచేటట్టుగా ఆయన కీలక పాత్ర పోషించారు ఆయన పనితనం నిబద్ధత యువ ఫోటోగ్రాఫర్లకు ఆదర్శంగా నిలిచారు



**కన్నీటి వీడ్కోలు పలికిన అన్ని వర్గాల ప్రజలు**

షరీఫ్ మృతి వార్త విని భద్రాచలంలో ఫోటోగ్రాఫర్ల సంఘం పట్టణ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతికి వ్యక్తం చేశారు రాష్ట్రంలో పలు చోట్ల నుండి ఫోటోగ్రాఫర్లు మరియు మిత్రులు సమాచార గ్రూపుల ద్వారా వారికి శ్రద్ధాంజలి ఘటించారు.

# సర్వ సమానత్వం కోసం ఉద్యమిస్తున్న పార్టీ బి.ఎస్.పి



**అక్షర కలం/ భద్రాచలం**

చర్ల మండల కేంద్రంలోని బీఎస్పీ పార్టీ మండల కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండాచరణ్ హాజరయ్యారు ఈ సందర్భంగా చర్ల నివాసులు పడిగల వెంకటేశ్వర్లు బీఎస్పీ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది కొండా చరణ్ పడిగల వెంకటేశ్వర్లుకి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది పడిగల వెంకటేశ్వర్లు పార్టీ లోకి రావడం యంతో శుభ పరిణామమని అన్నారు పడిగల వెంకటేశ్వర్లుకి పార్టీ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు పడిగల వెంకటేశ్వర్లు బి ఎస్ పి లో చేరడం బహుజన చైతన్యానికి నిదర్శనమని ఈ చేరిక బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీల ఐక్యతకు యంతగానో దోహదపడుతుందని సర్వజనహితాయ సర్వజన సుఖాయ అనే నినాదంతో, సమాజంలో ఎవరు ఎంతో వారికి అంత వాటా దక్కాలి అనే నినాదంతో లక్ష్యంతో వెంకటేశ్వర్లు కృషి చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు బీఎస్పీ అధికారంలోకి రావడం ద్వారానే భద్రాచల నియోజకవర్గ, మరియు బహుజన జాతుల అభివృద్ధి జరుగుతుందని అన్నారు సర్వ సమానత్వం కోసం పనిచేస్తున్న బీఎస్పీ నాయకత్వానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు చర్ల మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బీఎస్పీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు ఈ సమావేశంలో చెన్నం మోహన్ ఎస్కే జహీరుద్దీన్ భాష పార్టీ నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిజిటల్ లైబ్రరీ ప్రారంభం

**అక్షరకలం నల్గొండ టౌన్**

నల్గొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రాజా రామ్మోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన నూతన డిజిటల్ లైబ్రరీ ని ఈ లైబ్రరీ తెలంగాణ ఫౌండర్, హయత్ నగర్ లోని గ్రంథాలయ సమాచార శాస్త్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసి స్టెంట్ ప్రొఫెసర్ ఆనందం దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూప్రస్తుత కాలంలో పరీక్షలలో ఎలక్ట్రానిక్ వీడియో ఉపన్యా



సాలు, మొబైల్ అప్లికేషన్ లో ఎంతగానో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ లైబ్రరీ పై గ్రంథాలయ పాఠకులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయురాలు ప్రమీల పాఠకులకు యోగ పై శిక్షణ ఇచ్చి, గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలు వితరణ చేయడం జరిగిందని జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ బాలమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జి. వినోద్ రెడ్డి, ఉపాధ్యాయురాలు ప్రమీల, జిల్లా గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

# సిపిఎం పోరాటాల ఫలితంగా రోడ్లు మరమ్మత్తు.. గడ్డం స్వామి



**అక్షర కలం /భద్రాచలం**

భద్రాచలం నుండి వెంకటాపురం వరకు ఇసుక లారీల వల్ల దెబ్బతిన్న ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు కు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా నిర్వహించిన పోరాటం ఫలితంగా రోడ్లు మరమ్మత్తు కార్యక్రమం ఆర్ అండ్ బి శాఖ చేపట్టిందని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు నాయకత్వంలో దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం నుండి భద్రాచలం వరకు పాదయాత్ర కార్యక్రమం చేపట్టి సబ్ కలెక్టర్కు రిప్రజెంటేషన్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. లక్ష్మీనగరం ములకలపాడు సెంటర్ చర్ల మండల కేంద్రం భద్రాచలం బ్రిడ్జి సెంటర్ నందు దపదపాలుగా రాస్తారోకోలు నిర్వహించడం జరిగిందని అన్నారు. అన్ని సంఘాలను అన్ని పార్టీలను కలుపుకుపోయే విధంగా నియోజకవర్గం కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు కృషి చేసిందని అన్నారు. గత నెల ఇరవై రెండు వ తేదీన పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు జూలకంటి రంగారెడ్డి, ములుగు జిల్లా నాయకులు సూడి కృష్ణారెడ్డి జిల్లా బృందం రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని వివరించడం జరిగిందని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. సిపిఎం కృషి ఫలితంగా నేడు ఆర్ అండ్ బి శాఖ అధికారులు రోడ్లు మరమ్మత్తులు చేపట్టడాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తోందని భవిష్యత్తులో రోడ్లు దెబ్బతినకుండా ప్రత్యేక కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు..



# కార్తీక వనసమారాధనల్లో పొంగులేటి సందడి

– సామాజిక ఐక్యతే అభివృద్ధికి మూలం : మంత్రి





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

సత్తుపల్లి/కొత్తగూడెం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని సత్తుపల్లి, కొత్తగూడెం ప్రాంతాలలో పలు సామాజిక వర్గాలు నిర్వహించిన కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా సత్తుపల్లి పట్టణంలోని గౌరీగూడెంలో ఉన్న మామిడి తోటలో జరిగిన రెడ్డి వారి కార్తీక మాస వనసమారాధనలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ... కార్తీక వనసమారాధనలు మనసంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను, కుటుంబ బంధాల అనురాగాన్ని దృఢపరుస్తాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేసినప్పుడే ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం నిర్వహించిన వనసమారాధన కార్యక్రమంలోనూ మంత్రి ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. అనంతరం మంత్రి కొత్తగూడెం రైటర్ బస్తీలో ఆర్యవైశ్య సంఘం నిర్వహించిన కార్తీక మాస వనసమారాధనలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుంచి లక్ష్మీ దేవిపల్లి మండలం హేమచంద్రపురం మామిడి తోటకు వెళ్లి అక్కడ జరిగిన రెడ్డి సంఘం వనసమారాధన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అందరితో కలిసి భోజనం చేశారు. మంత్రి పర్యటన సందర్భంగా ఈ ఈ ప్రాంతాలన్నింటా సందడి వాతావరణం నెలకొంది.

# సామినేని హంతకుల తేల్చేవరకూ పోరాటం

## 19న కాంగ్రెస్, బీజేపేతర పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం

### ప్రజాస్వామ్యవాదులతో కలిసి నిరసన కార్యక్రమాలు

### పోలీసు కార్యాలయాల ముట్టడికి కార్యాచరణ

### డిప్యూటీ సీఎం భట్టీ ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, రైతుసంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్ష, కార్యదర్శి, చింతకాని మండలం పాతర్లపాడుకు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య జరిగి నేటికీ 17 రోజులు అవుతున్నా దోషులను తేల్చటంలో పోలీసుశాఖ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉద్యమ కార్యాచరణ చేపడుతామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు తెలిపారు. 19వ తేదీన కాంగ్రెస్, బీజేపీతర అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. దీనికి ప్రజాస్వామ్య, ప్రజాతంత్రవాదులతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యను ఇలా వదిలే ప్రసక్తే లేదని, నేరస్తులను అరెస్టు చేసే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు. అధికార పార్టీ ఒత్తిడి, ముఖ్యంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు. సామినేని హత్య కేసు




విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి తలగ్గి ఎంక్వైరీని ఇలాగే జాప్యం చేస్తే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అఖిలపక్షాలు, ప్రజాస్వామ్యవాదులతో కలిసి పోలీస్ స్టేషన్లను ముట్టడిస్తామని ప్రకటించారు.

కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణ సామినేని కేసు విషయంలో పోలీసు విచారణ కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణలా సాగుతోందని పోతినేని అన్నారు. హత్య జరిగిన రోజే నేరస్తులు ఫలానా వాళ్లని రామారావు సతీమణి స్వరాజ్యం ఫిర్యాదు చేశారని తెలిపారు. గ్రామానికి చెందిన ఐదుగురు ఈ హత్యా నిందితుల్లో ఉన్నారని ఆమె పిటిషన్ ఇచ్చినా పోలీసులు దానిని పూర్తిగా పక్కన పెట్టేసి.. రామారావుకు కుటుంబ సమస్యలు ఏమున్నాయి? ఆయనకు పార్టీలో అంతర్గత సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఆర్థిక సమస్యలు ఏమున్నాయి?.... రామారావు కుమారులు, కుమార్తె, మనవళ్లు, మనవరాళ్లు వాళ్లు చదువుకున్న కాలేజీలు, ఆ కళాశాలల్లో వారికి శత్రువులు ఎవరున్నారు? అని పోలీసులు విచారిస్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేరస్తులు ఫలానా వాళ్లూ అంటే వాళ్లను విచారించకపోగా, హత్య జరిగిన రోజు ఆ గ్రామ, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రెస్మీట్లు పెట్టి ఏ తప్పుడు ఆరోపణలైతే చేశారో ఆ ప్రచారాలకు అనుగుణంగా పోలీసు విచారణ సాగుతోందన్నారు. ఇలా ఎన్ని రోజులు పోలీసు విచారణ సాగించినా దోషులు తేలే పరిస్థితి లేదన్నారు. ఇదీ రాజకీయ హత్య అంటే పోలీసు కమిషనర్ ఏమాత్రం సహించలేని పరిస్థితి కనిపిస్తోందన్నారు. జిల్లా అత్యున్నతమైన పోలీసు అధికారే ఇలా ఉన్నారంటే ఏ మేరకు అధికార పార్టీ ఒత్తిడి పనిచేస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. ఈ హత్య వెనుక పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉందని ఎవరంటే... వారిపైనే పోలీసు కేసులు నమోదు చేస్తామని సీపీ హెచ్చరించటం సరైన పద్ధతి కాదన్నారు. ఈ రూపంలో విచారణ కొనసాగితే సభ్యసమాజం, ప్రజాస్వామ్యం ఏమవుతుందని ప్రశ్నించారు. తాము చేసిన నేరాన్ని తప్పించుకోవటం కోసం చేసే ప్రచారాన్ని నమ్మి విచారణ సాగిస్తే దోషులను ఎప్పటికీ పట్టుకోలేదని తాము సీపీకి సూచించినట్లు తెలిపారు. ఇప్పటికీ విచారించే పద్ధతిలో మార్పురాలేదన్నారు. తాము పాతర్లపాడు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పెడదామని భావించే వ్యక్తిని, తమ పార్టీ పూర్తికాలం కార్యకర్తను, తమ పార్టీకి చెందిన రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేశు విచారణకు రమ్మని మధిర సీఐ ఫోన్ చేయటాన్ని బట్టి విచారణ ఎంత పక్కదోవ పట్టేలా వెళ్తుందో అర్థం చేసుకోవచ్చని విశ్లేషించారు.

### నేరస్తుల అరెస్ట్ చేసేదాకా ఉద్యమం

ఈ సమస్యను ఇలా వదలకుండా నేరస్తులను అరెస్ట్ చేసే దాకా ఉద్యమించాలని నిర్ణయించుకున్నామని సుదర్శన్రావు అన్నారు. దీనిలో భాగంగానే 19న రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఆందోళనలు, పోలీసు కార్యాలయాల ముట్టడి వంటి కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు. అజాతశత్రువు, మచ్చలేని మనిషి రామారావు హత్యపై సమాజమంతా స్పందించాలన్నారు. ఈ హత్యాకాండను నిరసిస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, రాష్ట్ర సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కాలం చెరపలేనిది కమ్యూనిస్టు చరిత్ర......

### సమాజ మార్పు కోసమే. పోరాటం.....

### ఎమ్మెల్సీ సత్యం

**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్,16.)**

దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ.అంతరాలు లేని సమాజం కోసం . పోరాడుతోందని .సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ అన్నారులి. ఖమ్మం లో డిసెంబర్ 26న జరగనున్న సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాల ప్రచార జాత నర్వ.మక్తల్ పట్టణంకి మరికల్. చేరుకొంది. సిపిఐ నారాయణపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలమాలలు. కూడలి.వేసిన బస్టాండ్ సమీపంలో కళా ప్రదర్శన నిర్వహించి బస్సు జాతకు ఘనస్వాగతం పలికారు. సిపిఐ జిల్లా కార్యదర్శి టి. నర్సింహులు అధ్యక్షతన సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. బిజెపి దేశ సంపదను ఆదాని అంబానీలకు కట్టబెడుతూ సమాజంలో ఆర్థిక సమాన తలను మరింత పెంచుతుందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తుందన్నారు. మతపరమైన చీలిక తెచ్చి రాజకీయ లబ్ధి పొందుతుందని దీనికి వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. సమాజంలో అంతరాలు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ మాట్లాడుతూ.. ఈ నారాయణపేట జిల్లా వలస కరువుకాటలతో అల్లాడుతున్నది. జిల్లాగా. సాగునీటి ప్రాజెక్టులు సంతృప్తితో ఉన్నాయి పరిపాలిస్తున్న పాలకుడు ఈ ప్రాంతాన్ని వెనుకబడి చేసినారు ప్రజలు ఇకనైనా మేలుకొని ఈ ప్రాంతం అభివృద్ధి కోసం కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న పోరాటాలకు రావాలని అభివృద్ధి దశ నడపెందుకు ప్రజలందరూ తోడుపడాలని. కమ్యూనిస్టు పార్టీ .ఏమిచ్చిందని కొందరు. ప్రశ్నిస్తుంటారని ప్రజలకు ప్రశ్నించటం, పోరాడటం పరిష్కారం సాధించటం నేర్పింది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఎవరికి కష్టం వచ్చినా, అన్యాయం జరిగిన వారి పక్షాన నిలబడి సిపిఐ పోరాడుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ని బలోపేతం చేయాలన్నారు. ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే వందేళ్ళ ముగింపు ఉత్సవాల్లో పార్టీ శ్రేణులు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి టి నరసింహులు నారాయణపేట జిల్లా. లిసహాయ కార్యదర్శి. ఎస్. సంతోష్. వనపర్తి జిల్లా కార్యదర్శి విజయరాములు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వెంకటేష్, వెంకటయ్య. అబ్రహం. భరత్. నరసింహ శెట్టి. , రైతు సంఘం. జిల్లా. అధ్యక్షులు. డి చెన్నయ్య.లి శివప్ప.సరోజమ్మ నారాయణమ్మ. అంజి. కొండన్న . పార్టీ మీది నరసింహ. నాగరాజు .మల్లేష్. మత్స్య కార్మిక సంఘం పంచదేవుపాడు. గ్రామం రంగప్ప యాదవ్. మల్లేష్ యాదవ్. కృష్ణ యాదవ్ కొత్త కార్. తదితరులు పాల్గొన్నారు. ఆకట్టుకున్న ఆటపాటలతో అలా ప్రదర్శన తెలంగాణ ప్రజానాట్యమండలి కళా బృందం రాష్ట్ర అధ్యక్షులు. శ్రీనివాస్ .జగన్ గణేష్. పరమేష్. లింగం . భాస్కర్. వెంకన్న. బస్సు జాత ప్రదర్శన సాగింది. ప్రజలు ఆసక్తిగా తిలకించారు.



# బీసీ జాగృతి సేన మరియు జేఏసీ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ ధర్మ దీక్ష

### స్థానిక ఎన్నికలలో, విద్య, ఉద్యోగాలలో, 42 % రిజర్వేషన్లు

### అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### దీక్ష ప్రారంభం లో మహా ప్రజా కవి కీర్తి శేషులు అందెశ్రీ గారికి మౌనం

**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్ 16.)**

నారాయణ పేట జిల్లా కేంద్రం లో మున్సిపల్ పార్క్ దగ్గరా ఆర్ కృష్ణయ్య మరియు బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుపల్లి కృష్ణ యాదవ్ ఆదేశాల ప్రకారం బీసీ జాగృతి సేన మరియు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సామాజిక న్యాయధర్మదీక్ష కార్యక్రమంలో ముందుగా కీర్తి శేషులు ప్రజాకవి అందెశ్రీ గారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ముఖ్యఅతిథిగా బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల లో , విద్య, ఉద్యోగాలలో



చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ ఇచ్చకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని లేకుంటే బీసీ ఉద్యమాన్ని మరింత ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించాడు. ఈ కార్యక్రమానికి మద్దతుగా మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, మాట్లాడుతూ బీసీల ఉద్యమం తెలంగాణ ఉద్యమం ల సాగాలని అప్పుడే బీసీ 42% రిజర్వేషన్ అమలవుతుంది అని అన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు గోపాల్ యాదవ్, తెలంగాణ ఉద్యమకారుడు మడివల్ల కృష్ణయ్య, సిపిఎం డివిజన్ కార్యదర్శి వెంకటరామిరెడ్డి, మాస్ లైన్ కాశీనాథు, పౌర హక్కుల సంఘం న్యాయవాది కాళేశ్వరం సిఐటియు కార్యదర్శి బలరాం , టిడిపి నాయకులు సోబి మదర్ హుస్సేన్, నజీర్, బీసీ జాగృతి



సేన నారాయణపేట నాని పేట నియోజవర్గం అధ్యక్షులు గణేష్ ,మద్దూరు మండల అద్యక్షులు వెంకటప్ప , బీసీ విద్యార్థి సంఘాలు ,బీసీ సంఘాల నాయకులు కురువ మనోజ్ , పవన్ ,రాములు, వినోద్,శ్రీనివాస్ ,వెంకటేష్ , అనిల్,నర్సింలు, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు. దీక్ష విరమణ దామోదర్,రఫీ తో దీక్ష ముగించారు.

# పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం

### ప్రజల విశ్వాసాన్ని పొందిన పత్రికా రంగం

### తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి

### ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: ప్రజాస్వామ్య దేశంలో పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం అని, బ్రిటిష్ కాలం నుండి పత్రికా రంగం ప్రజల విశ్వాసాన్ని పొందిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిర్రా రవి, గుద్దేటి రమేష్ బాబు లు మాట్లాడుతూ... అనాదిగా పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకంగా ఉండి వారు అందిస్తున్న వార్తలు పత్రిక రూపంలో ప్రజల మన్నులను పొందుతున్నాయని అన్నారు. 1966లో జస్టిస్ జె.ఆర్ ముధోల్కర్ నేతృత్వంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ఏర్పడిందని, అదే ఏడాది నవంబరు 16 నుంచి ఇది పని చేయడం ప్రారంభించిందని, ఏటా ఇదే తేదీన 'జాతీయ పత్రికా దినోత్సవం'గా




కొనసాగుతూ వస్తుందని అన్నారు. జర్నలిస్టులు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జర్నలిస్టులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి




కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, జర్నలిస్ట్ నాయకులు కూరపాటి నరేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, ఎస్.డి యాదగిరి, శ్రీధర్, రోజా, ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, పులి శ్రీనివాస్, ఉపేందర్, కొండల్, కెమెరామెన్ శంకర్, శంకర్, పానకాలరావు, జీవన్ రెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం తెలుగు దినపత్రిక APTELRNI No. 2009/27246

# సాగర్ ఆస్పత్రిలో పిల్లలను పరామర్శించిన ఐద్వా బృందం...



అక్షర కలం నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది వేసిన ఇంజక్షన్లు వికటించి అస్వస్థలకు గురై చికిత్స పొందుతున్న చిన్నారులను ఆదివారం నాడు నల్లగొండ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి ఆధ్వర్యంలో సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా బృందం చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి డాక్టర్లతో చికిత్స పొందుతున్న పిల్లల ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐద్వా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి మాట్లాడుతూ 17 మంది పిల్లలకు ఇంజక్షన్లు వికటించిన విషయంలో సిబ్బంది నిర్లక్ష్యంమే కారణం అని పిల్లల తల్లిదండ్రులు తమతో చెప్పారు అన్నారు. ఏదేమైనాప్పటికీ వైద్యులు, వైద్య సిబ్బంది వెంటనే స్పందించి ట్రీట్మెంట్ అందించడంలో పిల్లలు ప్రాణాపాయం నుండి బయటపడ్డారని దాంతో ఊపిరి పీల్చుకున్నామని తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి డాక్టర్లు,సిబ్బంది పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కారంపూడి ధనలక్ష్మి,మల్లెపల్లి మండల కార్యదర్శి తంగిరాల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన ఆర్.పి.ఐ జాతీయ అధ్యక్షులు అంబేద్కర్ మనవడు....



అక్షర కలం నాగార్జునసాగర్:

నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని ఆదివారము నాడు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు,డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ మనుమడు భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా లోని నాగార్జునసాగర్ విజయపురి సౌత్ లో మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ లోని తెలంగాణ టూరిజం గెస్ట్ హౌస్ లో బస చేశారు. సాగర్ సందర్శనలో భాగంగా బుద్ధవనంలో బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి వందనం ఘటించిన అనంతరం బుద్ధ వనములోని బుద్ధ చరితవనం, జాతకవనం, స్థూపవనం, ధ్యానవనం, మహాస్థూపాలను సందర్శించారు. బుద్ధ వనంలోని సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలను తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించిన అనంతరం మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ విగ్రహం వద్ద బుద్ధ జ్యోతిని వెలిగించారు. వీరికి బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధ వనం కండువాళ్ళతో సన్మానం చేసి మెమెంటోలు, బ్రోచర్లను బహూకరించారు. బుద్ధవనం లోని శిల్పాల శైలిని, బుద్ధవనం విశేషాలను వారికి వారు వివరించారు. ఈ సందర్భంగా భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో బుద్ధవనాన్ని మహా అద్భుతంగా నిర్మించారని కొనియాడారు. బుద్ధవనం బౌద్ధ భిక్షువులకు, బౌద్ధ అభిమానులకు ఎంతో పవిత్రమైన ప్రదేశం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బుద్ధ వనాన్ని పూర్తిస్థాయిలో మరింతగా వేగంగా అభివృద్ధి చేయాలని అన్నారు. వీరితోపాటు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు దేవి ప్రసాద్, కెప్టెన్ ప్రవీణ్ నికాడే, మేజర్ చంద్రకాంత్, లక్ష్మయ్య, సమతా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# నీలగిరి ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ధ్వజారోహణ మండల పూజ..



అక్షర కలం నల్లగొండ

స్థానిక ఎస్ ఎల్ బీసీ లోని నీలగిరి ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం ధ్వజారోహణ మండల పూజ ప్రారంభం కన్నుల పండుగ జరిగింది. వందలాది మంది స్వాములు పాల్గొని అయ్యప్ప పూజలు నిర్వహించారు అనంతరం స్వాములకు భక్తులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బీరవెల్లి గోపాల్ రెడ్డి బాలయ్య అర్చకులు పెన్నా సుబ్రహ్మణ్య శాస్త్రి, మాజీ కౌన్సిలర్ చిన్నాల అలివేలు జానయ్య, కందికొండ శ్రీనివాస్, ఆమనగంటి బిక్షా రెడ్డి,కంజర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ గాయత్రీ మహా యజ్ఞం





అక్షర కలం నల్లగొండ

పట్టణంలోని తులసీ నగర్ పట్టణంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం హనుమత్ గాయత్రి మహా యజ్ఞం ఘనంగా నిర్వహించారు స్వామివారి పూజ ఉత్సవ అనుజ్ఞ విఘ్నేశ్వర పూజ శైవ శుద్ధి మహా పుణ్యాహవాచనం మంటపార్చన మహాలక్ష్మి పూజ పంచామృత అభిషేకములు విశేషాలంకరణ అష్టోత్తర నాగవెల్లి దళార్చన అగ్ని ప్రతిష్టాపన గణపతి నవగ్రహ మాన్యుసూక్త హోమములు అనంతరం హనుమత్ గాయత్రీ మహా యజ్ఞం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు అనంతరం పూర్ణాహుతి నీరాజనం మంత్రపుష్పములు తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి కళాసిక కుశలయ్య అర్చకులు పోతులపాటి శివప్రసాద్ శర్మ గంగాపురం హరీష్ శర్మ వంగిపురం హనుమంత ఆచార్యులు ఆలయ సిబ్బంది శేఖర్ గోదాదేవి శీను గురుస్వాములు ప్రభాకర్ రెడ్డి కత్తుల జగన్ పూజిత శీను బద్రు నాయక్ జగన్ కృష్ణ బిక్షం విష్ణు నరేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన నల్గొండ జిల్లా విద్యార్థులు



చిట్యాల : (నవంబర్ 16) అక్షర కలం

హైదరాబాద్ లోని ఉన్న అయ్యప్ప సొసైటీ మాదాపూర్ %జ+=% ఇంటర్నేషనల్ స్కూల్ లో 16 నవంబర్ ఆదివారం రోజున రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలు నిర్వహించారు. పోటీలలో చిట్యాల గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో కు చెందిన ఆర్ భవ్య శ్రీ , స్టాండ్ బై లో పి ప్రీతి జెస్సి, నార్కట్ పల్లి ప్రభుత్వ కళాశాల విద్యార్థి షేక్ నాగూర్వలీ రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు డిసెంబర్ 5 నుంచి 7 వరకు మహారాష్ట్ర లోని బదులాపూర్ జరిగే జాతీయస్థాయి త్రో బాల్ పోటీల లో పాల్గొననున్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ త్రో బాల్ జనరల్ సెక్రెటరీ టి కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల భవిష్యత్తులో ఉన్నత స్థాయిలోకి ఎదగవచ్చని, శారీరక మానసిక ఆరోగ్యాన్ని కలిగిస్తాయని అన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నల్గొండ త్రో బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ జి .రాము, ప్రెసిడెంట్ వై చంద్రశేఖర్, భువనగిరి యాదాద్రి జిల్లా త్రో బాల్ మోత్కూర్ యాదయ్య , తెలంగాణ త్రోబాల్ జనరల్ సెక్రెటరీ అరుణ్ తెలంగాణ ట్రెజరీ జమీల్ ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

# కన్నుల పండువగా ఆకుతోట వారి వివాహ వేడుక

**ఆత్మీయులు, అతిరథమహారథుల రాకతో మురిసిన కళ్యాణ వేదిక.**

**మిథిలా నగరాన్ని తలపించిన శ్రీ కన్వెన్షన్ లో ఒక్కటైన అన్వేష్ విధిత దంపతులు.**

**ఆదినారాయణ ఇంట వెల్లివిరిసిన ఆనందం.**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

రామచంద్రాపురం( పటాన్ చెర్వు) "శ్రీ కన్వెన్షన్" సెంటర్ లో ఆకుతోట ఆదినారాయణ, అరుణ దంపతుల ప్రథమ పుత్రుడు చి!! అన్వేషణ, సునీల్ రెడ్డి -భారతీ దంపతుల కుమార్తె చి!! విధిత ల వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఇరు కుటుంబాల పెద్దలు, బంధుమిత్రులు, ఆత్మీయులు , అతిరథమహారథుల తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాజ్యసభ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మి , సమాచార హక్కు రాష్ట్ర కమిషనర్ శ్రీ పివి శ్రీనివాసరావు- సృజన దంపతులు, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సోదరుడు వద్దిరాజు కిషన్, డాక్టర్ వెంకట్, డాక్టర్ గంగుల గంగాభవాని, శ్రీ కవిత విద్యాసంస్థల చైర్మన్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ విజయలక్ష్మి, యువ పారిశ్రామికవేత్త మోనిస్ కవిత, ముదిగొండ మాజీ జడ్పిటిసి సభ్యులు పసుపులేటి దేవేందర్, మాజీ ఎంపీపీ లక్ష్మి, జిల్లా ప్రముఖులు ఆకుల గాంధీ, నల్లమల వెంకటేశ్వరావు, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ ఉస రఘు , ప్రముఖులు సుధీర్ సార్, టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, టెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ, రాష్ట్ర నాయకులు రమేష్ హజారే ( మాజీ సీఎం బిసీపీఆర్వో), యోగానంద్ (యోగి ), నవీన్, మేకల కళ్యాణ్ చక్రవర్తి, జేఎన్టీయూ సీనియర్ ప్రొఫెసర్ సాగర్, ప్రముఖ పాత్రికేయులు, చిత్రా రవి బొల్లం శ్రీనివాస్ , టీ న్యూస్ సాంబ శివరావు, వెలుగు ప్రశాంత్ రెడ్డి, రాజకీయ నేతలు, విద్యావేత్తలు హాజరై నూతన



వధూవరులను ఆశీర్వదించారు.నేడు అనగా సోమవారం సాయంత్రం ఏడు గంటల నుంచి ఆకుతోట వారి వివాహ రిసెప్షన్ వేడుక, ఖమ్మం ఎస్.ఆర్ గార్డెన్ లో జరుగనుంది. చి! అన్వేష్ విధితల వివాహ రిసెప్షన్ కు హాజరై, నవ దంపతులను ఆశీర్వదించవలసినదిగా ఆకుతోట ఆదినారాయణ, అరుణ దంపతులు ఆత్మీయఆహ్వానం పలుకుతున్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన కార్యక్రమం విజయవంతం





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం జిల్లా రామన్నపేట స్థానిక మామిడి తోటలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీకమాస వనభోజనలు మరియు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం ఏర్పడిన తర్వాత విశ్వబ్రాహ్మణులు పాత్ర చాలా ముఖ్యమని తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్ చారితో సహా చాలామంది అమరులు అయ్యారు, విశ్వబ్రాహ్మణులకు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అనేక రకమైన గుత్తి నైపుణ్య కార్యక్రమాలను శ్రీకారం చుట్టింది అని, ఆయన అన్నారు. ముఖ్య నాయకులు పద్మాచారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కానుంచి కూడా విశ్వబ్రాహ్మణులు పోరాటం విశ్వనీయమని తగిన గుర్తింపు మాకు కేటాయించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ,కేసోజు వీరాచారి, బచ్చల పద్మాచారి,దేచ్చిన ాల,రామాచారి,వాసు దేవచారి,రామాచారి ,నాగేశ్వ రరావు తాటికొండ రవీంద్ర చారి మురళీమోహన్,చిత్తోజ్ రమేష్ చిన్నోజు పుల్లయ్య,కృష్ణమాచారి కుటుం బ సమేతంగా పిల్లలు పెద్దలు, ఆటపాటలతో సంబరాల నడుమ డీజేతో నృత్యాలు కొనసాగించారు.

# స్పెషల్ లోక్ అదాలత్ ద్వారా 5838 కేసులు పరిస్కారం: పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

జిల్లావ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 5838 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 92 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 5838 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు - 605, ఈ పెట్టి కేసులు -2583, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు - 2650, సైబర్ కేసులు -195 పరిష్కరించడం ద్వారా 92,45,636/- రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు.



అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955